

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 1 | నవంబర్ | 2025 | పేజీలు : 22


- వరద బాధితులకు తక్షణ సాయం అందిస్తాం
- ఇండ్లు మునిగిన ప్రతి ఇంటికి 15 వేలు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయండి
- పంట నష్టం, పశు సంపద నష్టపోయిన చోట పరిహారం అందించాలి
- ఇండ్లు కోల్పోయి నిరాశ్రయులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే అంశాన్ని పరిశీలించండి
- ప్రాణ నష్టం జరిగిన చోట 5లక్షల పరిహారం ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది
- పది మంది కోసం పది వేల మందికి నష్టం జరుగుతుంటే ఉపేక్షించొద్దు
- సమన్వయ లోపంతో సమస్యలు పెరుగుతున్నాయి
- ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాలకు సంబంధించి కలెక్టర్లు కు రిపోర్ట్ ఇవ్వండి
- అధికారులు నిర్లక్ష్యం వదిలి క్షేత్ర స్థాయికి వెళ్లాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




# ఎకరాకు 10 వేలు



ముంపుకు గురైన ప్రాంతాలను సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, అక్టోబర్ 31 , మేజర్ న్యూస్, పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 10వేలు నష్టపరిహారం ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలిపారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో భారీ వర్షాలతో జరిగిన పంట , ఆస్తి, ప్రాణ నష్టాల పై మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, అధికారులు, కలెక్టర్ల తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ అధికారులు క్షేత్ర స్థాయి లో పర్యటించి పూర్తి స్థాయి నష్టాన్ని అంచనా వేయలన్నారు. ప్రాణ నష్టం, పంట నష్టం మిగతా 2లో..



## హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే చేసిన సీఎం రేవంత్ రెడ్డి

హనుమకొండ సూర్య ప్రతినిధి , అక్టోబర్ 31 , మేజర్ న్యూస్, తుఫాన్ ఎఫెక్ట్ తో కురిసిన భారీ వర్షాలకు ట్రై సిటి అయిన హనుమకొండ, వరంగల్, కాజీపేట లోని పలు ప్రాంతాలు జల మయం అయ్యాయి. ఈ మేరకు శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే చేశారు. సీఎం వెంట మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణ, ఆస్తి, పంట నష్టాల పై... సమగ్ర నివేదికలు అందించండి

- ఎన్ని ఇబ్బందులున్నా ఆదుకోవాలనేది ప్రభుత్వ లక్ష్యం
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



2 లో

## కాకతీయుల శిల్ప సంపద అద్భుతం

- చారిత్రక నిర్మాణాలను భావితరాలకు అందించాలి
- ప్రిన్సిపల్ జిల్లా జడ్జ్ చిట్టూరి రమేష్ బాబు
- కార్తిక శుక్రవారం స్వామివారికి ప్రత్యేక పూజలు



3 లో

పెళ్లి వాహనాన్ని ఢీకొన్న బోర్వెల్ లారీ

## ముగ్గురి దుర్మరణం



7 లో

- ఆరుగురు పరిస్థితి విషమం..
- పలువురికి తీవ్ర గాయాలు
- క్షతగాత్రులను పరామర్శించిన వరంగల్ సీపీ



సూర్య

సంత చింత.. ఎవరికి పట్టదా...

## సూర్య కథనానికి స్పందన

- సంత హైవే రోడ్డు పై నిర్వహించకుండా చర్యలు
- స్పందించిన పంచాయతీ అధికారులు

2 లో



## కార్తీక దీపోత్సవానికి నూనె క్యాన్ల వితరణ



గణపురం రూరల్ అక్టోబర్ 31 మేజర్ న్యూస్ సూర్య: ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో నవంబర్ 5వ తేదీన నిర్వహించే కార్తీక దీపోత్సవానికి గణపురం మండల కేంద్రానికి చెందిన గాజర్ల రఘుపతి గౌడ్, రమ దంపతుల కుమారుడు గాజర్ల చింటూ గౌడ్ శుక్రవారం నూనె క్యాన్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయానికి నూనె క్యాన్లను అందజేసిన గాజర్ల చింటూ గౌడ్ కు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో దూల కుమారస్వామి గౌడ్, నారగాని రాములు గౌడ్ పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని ఇందిరాగాంధీ కి కొండా ఘన నివాళి



వరంగల్ లీగల్ అక్టోబర్ 31: మేజర్ న్యూస్ (సూర్య)మాజీ ప్రధాని ఇందిరాగాంధి వర్ధంతి సందర్భంగా శుక్రవారం వరంగల్ కాశిబుగ్గ లో ఇందిరమ్మ విగ్రహానికి జిల్లా మంత్రి కొండ సురేఖ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి:

### జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి



కాటారం, అక్టోబర్ 31, మేజర్ సూర్య న్యూస్: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం కాటారం మండలంలోని ధన్వాడ, శంకరంపల్లి, రేగుల గూడెం గ్రామాలలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఆమె పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను తీసుకుని నిర్మాణ పనులను తొందరగా పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాలకు అన్ని విధాలుగా తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అడ్డూరి బాబు, ఎంపీఓ వీరస్వామి, కార్యదర్శులు ఉమాదేవి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# ఎకరాకు 10 వేలు

మొదటి పేజీ తరువాయి..

, పశు సంపద అన్ని శాఖలకు సంబంధించి ఇన్ఫ్రాస్ట్రక్చర్ నష్టానికి సంబంధించి నివేదికలు తెప్పించుకోవాలన్నారు. ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాలకు సంబంధించి కలెక్టర్లకు రిపోర్ట్ ఇవ్వాలని తెలిపారు. తుఫాన్ ప్రభావంతో 12 జిల్లాల్లో తీవ్ర నష్టం జరిగిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులను రాబట్టుకోవాలని, కేంద్రం నుంచి రావాల్సిన నిధులను రాబట్టుకోవడంలో అలసత్వం వద్దని తెలిపారు. కేంద్రం నుంచి రాబట్టుకోవాల్సిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం రాబట్టుకుంటుందని , తాత్కాలిక పరిష్కారం కాకుండా శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు రూపొందించాలని పేర్కొన్నారు.



### సమన్వయ లోపంతో పెరుగుతున్న సమస్యలు...

సమన్వయ లోపంతో సమస్యలు పెరుగుతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. నాలాల కబ్జాలను తొలగించాల్సిందే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. పది మంది కోసం పది వేల మందికి నష్టం జరుగుతుంటే ఉపేక్షించొద్దని అన్నారు. దీనిపై అధికారులు స్పష్టమైన నిర్ణయంతో ముందుకు వెళ్లాల్సిందేనన్నారు. వరదలు తగ్గిన నేపథ్యంలో శానిటేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. మున్సిపల్ , ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. స్మార్ట్ సిటిలో చేయాల్సిన పనుల పై ప్రత్యేక నివేదిక తయారు చేయండి , ఎక్కడా పనులు ఆపే ప్రసక్తి ఉండొద్దన్నారు. క్షేత్ర స్థాయి లో ఒక కోఆర్డినేషన్ కమిటీ వేసుకుని పని చేయాలని తెలిపారు.



### ఇండ్లు మునిగిన ప్రతి ఇంటికి 15 వేలు...

ఇండ్లు మునిగిన ప్రతి ఇంటికి 15 వేలు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం



రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వరదల్లో ప్రాణ నష్టం జరిగిన చోట 5 లక్షలు పరిహారం ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని చెప్పారు. ఇందుకు సంబంధించిన వివరాలు సేకరించాలని తెలిపా రు. ఇసుక మేటలు పేరుకున్న రైతులను ఆదుకునేందుకు అంచనాలు సి ద్దం చేయాలని, ఇండ్లు కోల్పోయి నిరాశ్రయులైన వారిని గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని ఆయన అధికారులను ఆదే



శించారు. పంట నష్టం, పశు సంపద నష్ట పోయిన చోట వారికి పరిహారం అందించాలని తెలిపారు. వాతావరణ మార్పులతో క్లౌడ్ బరస్ట్ అనేది నిత్యకత్యమైందని దీనికి శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. అధికారులు నిర్లక్ష్యం వదిలి క్షేత్ర స్థాయిలో వెళ్లాలని



తెలిపారు. కలెక్టర్లు, ఫీల్ విజిట్స్ చేయాల్సిందేనని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సమీక్ష సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేంద్ రెడ్డి, డిప్యూటి స్పీకర్ డాకర్ట్ రామచంద్రు నాయక్, వరంగల్, మహబూబాబాద్ ఎంపిలు డాక్టర్ కడియం కావ్య, పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, దొంతి మాధవ రెడ్డి, కేఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్లు , అధికారులు పాల్గొన్నారు.

## ప్రాణ, ఆస్తి, పంట నష్టాల పై... సమగ్ర నివేదికలు అందించండి


### రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 31, మేజర్ న్యూస్, భారీ వర్షాలతో ఉమ్మడి జిల్లాల్లో జరిగిన పంట , అస్తి, ప్రాణ నష్టాల పై సమగ్ర నివేదికలను వీలైనంత త్వరగా జిల్లాల కలెక్టర్ల కు అందచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, పౌర సంబంధాల శాఖ , ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్ చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశపు హాల్ లో భారీ వర్షాలతో జరిగిన నష్టాల పై నిర్వహించిన సమావేశంలో మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా ఆదుకోవాలనేది ప్రభుత్వ లక్ష్యమన్నారు. వరదలతో జరిగిన పంట , అస్తి, ప్రాణ నష్టాల పై నిబంధనల మేరకు నిర్ణిత నమునాలో వివరాల నివేదికను అందచేయాలని కలెక్టర్ల ను ఆదేశించారు.


## సూర్య కథనానికి స్పందన

### సంత హైవే రోడ్డు పై నిర్వహించకుండా చర్యలు

### స్పందించిన పంచాయతీ అధికారులు



దంతాలపల్లి,అక్టోబర్ 31 మేజర్ న్యూస్ (సూర్య):దంతాలపల్లి మండల కేంద్రంలో ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్నటువంటి సంత... చింత... ఎవరికి పట్టదా ..! అని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరిగితే ఎవరిది బాధ్యత ? అనే శీర్షికతో సూర్యలో ఈ నెల 24 ప్రచురితమైన కథనానికి సంబంధిత అధికారులు స్పందించారు.మండల కేంద్రంలోని ఎస్టి బాలుర ఆశ్రమ పాఠశాలకు వెళ్ళే రోడ్డుకు సంతను నిర్వహించేలా ఖమ్మం - వరంగల్ హైవే రోడ్డు పైకి సంత విస్తరించకుండా, వ్యాపారులకు అధికారులు ఆదేశాలిచ్చారు.సంత వేలం పాట పాడి సంతలో త్రాగునీరు మొదలైన కనీస సౌకర్యాలను ఏర్పాటు చేసి ఇలాగే హైవే రోడ్డు పైకి సంత విస్తరించకుండా చూసి, ప్రమాదాల నివారణకు పటిష్టమైనటువంటి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# కాకతీయుల శిల్ప సంపద అద్భుతం

### చారిత్రక నిర్మాణాలను భావితరాలకు అందించాలి
### ప్రిన్సిపల్ జిల్లా జడ్జ్ చిట్టూరి రమేష్ బాబు
### కార్తిక శుక్రవారం స్వామివారికి ప్రత్యేక పూజలు




గణపురం రూరల్ అక్టోబర్ 31 మేజర్ న్యూస్ సూర్య : కాకతీయుల శిల్పసంపద ఎంతో అద్భుతమని చారిత్రక నిర్మాణాలను భావితరాలకు అందించాలని భూపాలపల్లి ప్రిన్సిపల్ జిల్లా జడ్జి సిహెచ్ చిట్టూరి రమేష్ బాబు అన్నారు. కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆయన స్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా గణపతి నందీశ్వరుడు పూజ అనంతరం స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలు పూలమాలలను అందజేశారు. అనంతరం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు



పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.వారి వెంట గణపురం ఎస్ఐ రేఖ అశోక్ ఉన్నారు.



# ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలి

### రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా

హనుమకొండ సూర్యప్రతినిధి, అక్టోబర్ 31, మేజర్ న్యూస్: ప్రభుత్వ పాఠశాలలు, ఇంటర్మీడియట్ కళాశాలలలో విద్యార్థులకు సకల మౌలిక వసతులు కల్పించి నాణ్యమైన విద్య బోధన అందించాలని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులతో ప్రభుత్వ పాఠశాలలు, ఇంటర్మీడియట్ కళాశాలలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రీ ప్రైమరీ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన సామాగ్రి కొనుగోలు చేయాలని, విద్యార్థుల అవసరాలు తీర్చే విధంగా సామాగ్రి నిర్వహణ చేపట్టాలని తెలిపారు. ప్రధానమంత్రి శ్రీ పథకం కింద పాఠశాలలకు విడుదల చేసిన నిధులను వినియోగించి విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ పద్ధతిలో బోధించడానికి వినియోగించే కంప్యూటర్లు, వాటి మరమ్మత్తులు చేపట్టాలని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులకు ముఖ




గుర్తింపు ద్వారా హాజరు అమలు చేయాలని, ఆపార్, ఆధార్ సమాచారం ధృవీకరించాలని తెలిపారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల కొరకు ఏర్పాటు చేసిన భవిత కేంద్రాలలో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఓపెన్ పాఠశాలలకు సంబంధించి చేరికలు, నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రభుత్వం ద్వారా నూతనంగా అమలు చేయబోయే అమ్మకు అక్షరమాల పథకం నిర్వహణపై అధికారులతో సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి వాసంతి, డిఐఈఓ గోపాల్ సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన ఝాన్సీ రెడ్డి



తొర్రూర్ అక్టోబర్ 31 మేజర్ న్యూస్ (సూర్య): మొంథా తుఫాన్ కారణంగా వరద ముంపుకు గురైన ప్రాంతాన్ని వరంగల్ హనుమకొండ జిల్లాల్లో ఏరియల్ సర్వే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించారు. శుక్రవారం ఏరియల్ సర్వే కార్యక్రమానికి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డికి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి హెలిప్యాడ్ ప్రాంగణంలో సీఎం రేవంత్ రెడ్డి కి ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రితోపాటు సహచర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పొన్నం ప్రభాకర్ కొండ సురేఖ వరంగల్ ఎంపీ కడియం కావ్య ఏరియల్ సర్వేలో పాల్గొన్నారు.

## మెడికల్ సీటు సాధించిన దళిత విద్యార్థికి 50 వేల ఆర్థిక సాయం

### తొర్రూర్ ఏఎంసీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి



తొర్రూరుఅక్టోబర్ 31 మేజర్ న్యూస్ (సూర్య) : మండలంలోని చర్లపాలెం గ్రామానికి చెందిన నిరుపేద దళిత కుటుంబానికి చెందిన ధర్మారపు యాకయ్య-మహబూభా కుమారుడు ధర్మారపు లోకేష్ నీట్ పరీక్షలో ర్యాంకు సాధించి మంచిర్యాల మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించాడు. సీటు సాధించిన పేద విద్యార్థికి తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి అండగా నిలిచి ఆ విద్యార్థికి ఎంబిబిఎస్ చదువుకు 5 సంవత్సరాల పాటు అయ్యే ఖర్చులను అందజేస్తున్నట్లు తెలిపారు.శనివారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని మొదటి సంవత్సరం చదువు కోసం రూ.50 వేల రూపాయలను విద్యార్థి లోకేష్ ఆయన తండ్రి యాకయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ పేద దళిత కుటుంబానికి చెందిన లోకేష్ మెడికల్ సీటు సాధించడం అభినందనీయమన్నారు.5 సంవత్సరాలు పాటు ఎంబిబిఎస్ చదువు కోసం రూ.2 లక్షల 50 వేల రూపాయలను అనుమాండ్ల మాధవరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ తరపున అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్లపాలెం గ్రామ నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రక్తదానం ఒక గొప్ప సేవ

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, అక్టోబర్ 31, మేజర్ న్యూస్: ప్రతీ ఒక్కరూ రక్తదానం చేయాలని అలా చేయడం వల్ల దాతలకు కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. పోలీసుల అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా జనగామలోని నెహ్రూ పార్క్ సమీపంలో గల కామక్షి ఫంక్షన్ హాల్ లో పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ రక్తదానంతో అత్యవసర పరిస్థితుల్లో రోగి ప్రాణాలను కాపాడవచ్చన్నారు.సమాజంలో రక్తదానం అత్యంత మహత్తర సేవ అని, ప్రతి ఒక్కరూ ఇటువంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ప్రజల రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరుల సేవలను చిరస్మరణీయంగా నిలుపుకోవాలన్నారు. కార్యక్రమ అనంతరం రక్త దానం చేసిన వారికి సర్టిఫికెట్, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమం లో డీసీపీ రాజా మహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన కలెక్టర్, మార్కెట్ కమిటీ చైర్మన్

### ఎఫ్ ఏ క్యు నిబంధనల మేరకు రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రంకు తీసుకురావాలని సూచన

ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 31 (మేజర్ న్యూస్): ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు. శుక్రవారం గోవిందరావుపేట మండలంలోని బుస్సాపూర్ పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, చల్వాయిలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎఫ్ ఏ క్యూ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని తీసుకురావాలనీ, వచ్చిన ధాన్యాన్ని ఎఫ్ ఏ క్యూ నిబంధనల ప్రకారం ఉన్నదా లేదా ప్రతి పిపిసి సెంటర్ వద్ద వ్యవసాయ శాఖ అధికారుల సహాయంతో పిపిసి ఇంచార్జ్ చెక్ చేసి మిల్లులోకి తరలించవలసిందిగా సూచించారు. ఇట్టి కార్యక్రమంలో ఎవరైనా



అక్రమాలకు పాల్పడినచో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా క్యాన్సల్ చేయబడునని, ఎలాంటి సమస్య ఉన్న జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూము (టోల్ ఫ్రీ నెంబర్ 9347416178) నందు ఫిర్యాదు చేయవలసినదిగా సూచించారు.రైతులు కూడా ఎఫ్ ఎ క్యూ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని తరలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి సయ్యద్ షా పైసల్ హుస్సేన్, డిఆర్డిఓ శ్రీనివాస్ రావు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాంపతి, డిసిఓ సర్దార్ సింగ్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# తుఫాను కారణంగా తడిసిన దాన్యం కొనుగోలు చేస్తాం

### దెబ్బతిన్న పంటలకు పరిహారం అందిస్తాం

### జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపడుతుంది

### కుందనపల్లిలో పంట పొలాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



టేకుమట్ల అక్టోబర్ 31 మేజర్ న్యూస్ సూర్య: ఇటీవల కురిసిన తుఫాను వల్ల నీట మునిగిన పంట పొలాలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. టేకుమట్ల మండలం కుందనపల్లిలో తుఫాను ప్రభావం వల్ల దెబ్బతిన్న పంట పొలాలు, తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో ముకాముఖీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు అసలు అధైర్యపడవద్దని స్పష్టం చేశారు. తడిసిన దాన్యం పారాబాయిల్ మిల్లులకు తరలిస్తామని సూచించారు. దెబ్బతిన్న పంటలపై వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, వాస్తవ నివేదికలను సమీకరించాలని ఆదేశించారు. ఆ నివేదికలను పరిహారం చెల్లింపుకురాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తామని తెలిపారు. కుందనపల్లిలో రైతుల సౌకర్యార్థం ఐకెపి తరపున శాశ్వత ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. తుఫాను వల్ల వాగులు, వంకలు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో



కుందనపల్లి వాగును పరిశీలించిన కలెక్టర్, వరద ఉధృతి తగ్గే వరకు ప్రజలు వాగులు దాటే ప్రయత్నాలు చేయవద్దని సూచించారు. ప్రజల భద్రతకు సంబంధించి అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సహాయక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో అనిత, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్,



వ్యవసాయ అధికారి కళ్యాణి, వ్యవసాయ విస్తరణ అధికారి రాహుల్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన మార్గంలో నడవాలి

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

**సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయుడు**

**ఐక్యమత్యంతో ఏదైనా సాధ్యం**

**జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్**

**రన్ ఫర్ యూనిటీ 2కె,25, కార్యక్రమం**

**-ఉత్సాహంగా పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీలు**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31,మేజర్ న్యూస్ (సూర్య): సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన మార్గంలో యువకులు నడవాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ 150,వ జయంతి పురస్కరించుకుని మహబూబాబాద్ పోలీస్, ఆధ్వర్యంలో నిర్వహించిన రన్ ఫర్ యూనిటీ, 2కె రన్ ను జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో లు జెండా ఊపి రన్ ప్రారంభించారు.నెహ్రూ సెంటర్, జనరల్ హాస్పిటల్, ఎన్టీఆర్ స్టేడియం వరకు కొనసాగిన ఈ రన్ లో జిల్లా కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్, డీఎస్పీలు, పోలీస్ యంత్రాంగం, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు, స్థానిక యువతీ, యువకులు, వాకర్స్, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,ఎన్టీఆర్ స్టేడియం వరకు కొనసాగి ర్యాలీలో పాల్గొన్న వారితో కలిసి ప్రతిజ్ఞ చేశారు.అనంతరం ఏర్పాటు






చేసిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన మార్గంలో యువతి, యువకులు,ప్రతి ఒక్కరూ ఐక్యతగా ఉండి ప్రయాణిస్తే మెరుగైన సమాజం నిర్మాణం కోసం మరింత కృషి చేసినట్లు అవుతుందని ఆయన ఐడియాలజీ, యూనిటీని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో ముందుకు సాగాలని సూచించారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రతి ఒక్కరికి



ఆదర్శప్రాయుడు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయుడని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ అన్నారు. ఉక్కుమనిషి శ్రీ సర్దార్ వల్లభాయి పటేల్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం అని మెరుగైన సమాజం కోసం ఆయన చూపిన మార్గాన్ని ఐకమత్యంతో అనుసరించాలని సూచించారు.జిల్లావ్యాప్తంగా అమరవీరుల సంస్కరణ వారోత్సవాలు వివిధ కార్యక్రమాల ద్వారా జరుపుకొని వారి యొక్క త్యాగాలను గుర్తుకు చేసుకున్నామని, సర్దార్ వల్లభాయ్ పటేల్ ఐడియాలజీ ప్రకారం జిల్లాలో ఎలాంటి విపత్కర పరిస్థితిలోనైనా ధైర్యంగా జిల్లా కలెక్టర్ యంత్రాంగం ఎదుర్కొని సమస్యలను అధిగమించి ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందని, అందులో భాగంగానే గతంలో వరదలు వచ్చిన సమయంలో యూరియా పంపిణీలో చేసిన కృషి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో పోలీసు యంత్రాంగం జిల్లా యంత్రాంగం పకడ్బందీ ప్రణాళికతో రైతులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని భవిష్యత్తులో కూడా ఇలా ముందుకు వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నామని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీలు తిరుపతిరావు, శ్రీనివాసరావు, విజయ ప్రతాప్, మోహన్, సిఐలు మహేందర్ రెడ్డి, సర్వయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుపై పూర్తి నివేదికలు సిద్ధం చేయాలి

**కలెక్టర్ రాహుల్ శర్మ**



భూపాలపల్లి, సూర్య ప్రతినిధి అక్టోబర్ 31 మేజర్ న్యూస్: చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుపై పూర్తి నివేదికలు సిద్ధం చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పంట కాలువలు నిర్మాణానికి భూసేకరణ, ఎంజాయ్మెంట్ సర్వేపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, ఇరిగేషన్, మెగా అధికారు లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూకెనాల్స్ నిర్మాణానికి మొత్తం ఎంత మంది రైతుల భూములు ప్రభావితం అవుతున్నాయి, ఎన్ని ఎకరాల భూమి అవసరం అవుతుందనే అంశాలపై ఖచ్చితమైన నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. గత వారం నిర్వహించిన సమీక్షలో ఇచ్చిన సూచనలతో ఈ వారం నాటికి ఎంజాయ్మెంట్ సర్వే పురోగతిని అడిగి తెలుసుకున్నారు. సర్వే వివరాల్లో ప్రభావిత గ్రామాలు, సర్వే నంబర్లు, రైతుల వారీగా భూమి వివరాలు, పంటల సాగుపై నివేదికలు సిద్ధం చేయాలని తెలిపారు. రైతులకు న్యాయపరమైన పరిహారం అందించే ప్రక్రియ పారదర్శకంగా జరగాలని, ఎవరికి అన్యాయం జరగకుండా తగు చర్యలు చేపట్టాలని సూచించారు.రైతులతో చర్చలు జరిపి, భూసేకరణకు సంబంధించిన సమాచారం స్పష్టంగా వివరించాలని, నియమాలు పరిహార విధానాలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. భూసేకరణ కారణంగా రెవెన్యూ రికార్డుల్లో వచ్చే మార్పులను ప్రతీ మండల స్థాయిలో సమన్వయంతో నమోదు చేయాలని కూడా సూచించారు.కెనాల్ నిర్మాణం ఎటువంటి ఆటంకాలు లేకుండా అత్యంత వేగంగా సాగేందుకు, సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఏటిసి రమేష్, ఇరిగేషన్ ఇంజనీర్లు, మహదేవపూర్, కాటారం, మల్హార్, మహా ముత్తారం మండలాల తహసీల్దార్లు, మెగా కంపెనీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో యువత ముందడుగు వేయాలి

**జిల్లా కేంద్రంలో ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే**

**పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి అక్టోబర్ 31 మేజర్ న్యూస్: సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో యువత ముందడుగు వేయాలని దేశ సమగ్రతను కాపాడుతూ, భిన్నత్వంలో ఐక్యతకు ప్రతీకగా నిలవడానికి ప్రతి ఒక్కరు ప్రయత్నించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రన్ ఫర్ యూనిటీ కార్యక్రమానికి ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు.స్థానిక అంబేద్కర్ స్టేడియం నుండి జయశంకర్ విగ్రహం మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు రన్ను నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూదేశ సార్వభౌమత్వాన్ని, ఐక్యతను కాపాడటానికి రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం మంచి సందేశాన్ని




ప్రజలకు చేరవేస్తుందని పేర్కొన్నారు. మన దేశంలో భిన్న మతాలు, జాతులు, భాషలు ఉన్నప్పటికీ పరస్పరం గౌరవం, సహకారంతో అన్ని వర్గాలు ఐక్యంగా జీవిస్తున్నాయని తెలిపారు. భారత యూనియన్లో ఉన్న అనేక సంస్థానాలు దేశంలో కలిసేందుకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన



పాత్ర ఎంతో గొప్పదని గుర్తుచేశారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహానుభావుల త్యాగాల వల్ల ఏర్పడ్డ ప్రజాస్వామ్య భారత అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఐక్యత కోసం అఖండ కృషి చేసి ఉక్కు మనిషిగా పేరుగాంచారని తెలిపారు. నేటి యువత, విద్యార్థులు భారత గౌరవం, సమగ్రత, ఐక్యత గురించి తెలుసుకొని తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవడంతో పాటు సమాజం పట్ల బాధ్యత, సామాజిక స్పృహ పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు ఎస్పీ నరేష్, డీఎస్పీ సంపత్ రావు, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు గౌడ్, పోలీసు అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముంపుకు గురైన ప్రాంతాలను సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి



## సమస్యలను వింటూ వినతి పత్రాలను స్వీకరించిన సీఎం

హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 31, మేజర్ న్యూస్ సూర్య, ముంపు కు గురైన ప్రాంతాలను సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు, అధికారు లతో కలిసి శుక్రవారం సందర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి హనుమకొండ కు చేరుకున్న అనంతరం ఏరియల్ సర్వే ద్వారా సిటిని పరిశీలించారు. అనంతరం ముంపునకు గురైన సమ్మయ్య నగర్, అమరావతి నగర్, రెవెన్యూ కాలనీ, అంబేడ్కర్ భవన్ కాలనీలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , కొండా సురేఖ, కలెక్టర్లు, అధికారు లతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. ముంపు ప్రాంతాల ప్రజలను పరామర్శిం చారు. వారితో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమ్మయ్య నగర్ లో ఓ ఇంట్లోకి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. కలెక్టర్ , ఎమ్మెల్యేలతో మాట్లాడి వారికి పలు సూచనలు చేశారు.










### సమస్యలు వింటూ వినతి పత్రాలు స్వీకరించిన సీఎం

వరద ప్రభావిత ప్రాంతాలైన సమ్మయ్య నగర్ , ఇతర కాలనీలలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటిస్తూ ప్రజలతో ముచ్చటించి వారి సమస్యలను వింటూ వినతి పత్రాలను స్వీకరించారు. వరద సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేలా చర్యలు తీసుకోవాలని నగర వాసులు కోరారు.



















# పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం



### పరకాల ఎమ్మెల్యే - రేవూరి ప్రకాష్ రెడ్డి

### కాకతీయ టెక్స్ టైల్ పార్క్ లో కోతకు గురైన రోడ్లు పరిశీలించిన ఎమ్మెల్యే

గీసుగొండ అక్టోబర్ 31 మేజర్ న్యూస్ (సూర్య)తుఫాను ప్రభావంతో పంట నష్టం జరిగిన రైతులను ఆదుకుంటామని పరకాల ఎమ్మెల్యే రే ప్రకాష్ రెడ్డి తెలిపారు.శుక్రవారం కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కో వర్ష ప్రభావిత ప్రాంతాలను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. గీసుగొండ సంగెం మండలాల పరిధిలోని కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ లో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా నీట మునిగిన ప్రాంతాలను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ లోని వివిధ ప్రాంతాలను సందర్శించి,నీటి నిల్వల పరిస్థితిని సమీక్షించారు.అకాల వర్షాలకు కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కులో కోతకు గురైన రోడ్లను పరిశీలించారు.పార్క్ రోడ్లపై రైతులు ఆరబోసిన మొక్కజొన్న పంట తడిసిన రైతులను ఎమ్మెల్యే పరామర్శించారు. అకాల వర్షానికి పంట నష్టపోయిన



రైతుల వివరాలను అధికారులు నమోదు చేయాలని,పంట నష్టాన్ని అంచనా వేయాలన్నారు.పంట నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో తీసుకున్న తహసిల్దార్ ఎండి రియాజుద్దీన్,కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెళ్లి వాహనాన్ని ఢీకొన్న బోర్వెల్ లారీ - ముగ్గురి దుర్మరణం

### ఆరుగురు పరిస్థితి విషమం.. పలువురికి తీవ్ర గాయాలు

### క్షతగాత్రులను పరామర్శించిన వరంగల్ సీపీ







భీమదేవరపల్లి, అక్టోబర్ 31(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ-సిద్దిపేట ప్రధాన రహదారిపై గురువారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పెళ్లి వాహనంగా వెళ్తున్న బొలెరోను వేగంగా వచ్చిన బోర్వెల్ లారీ ఢీకొట్టడంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదం భీమదేవరపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామ శివారు వద్ద జరిగింది. సిద్దిపేట జిల్లా పాలమాకుల మండలం వెంకటాపురం లోని ఓ కుటుంబం, మహబూబాబాద్ జిల్లా కురవి మండలం సూదన్పల్లి గ్రా మా నికి చెందిన అమ్మాయితో 2 రోజుల క్రితం వివాహం జరిగింది. తిరుగు ప్రయాణంలో కుటుంబ సభ్యులు, బంధువులు కలిపి 34 మంది బొలెరో వాహనంలో బయలుదేరారు. కొత్తపల్లి సమీపంలో కొందరు ప్రయాణికులు వాహనం దిగుతుండగా వెనుకనుంచి అతివేగంగా దూసుకొచ్చిన బోర్వెల్ లారీ బొలెరోను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రెడ్డబోయిన స్వప్న(15) అక్కడికక్కడే మృతి చెందగా, రెడ్డబోయిన కళమ్మ(55), శ్రీనాథ్(7) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఉత్తమ్రాజు ప్రాణాపాయ స్థితిలో వెంటిలేట్స చికిత్స పొందుతున్నాడు. అనసూయ, అక్షయ, శివశంకర్, అక్షిత, చిక్కుడు దేవేందర్, రాజనర్సక్కలతో పాటు మరికొందరు తీవ్రంగా గాయపడి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సమాచారం అందుకున్న ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ముల్కనూరు ఎస్సై రాజు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. 108 అంబులెన్సుల ద్వారా క్షతగాత్రులను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన అనంతరం బోర్వెల్ లారీ డ్రైవర్ పరారీ కాగా, ముల్కనూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




### క్షతగాత్రులను పరామర్శించిన వరంగల్ సీపీ

అసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శుక్రవారం ఎంజీఎం ఆసుపత్రిలో పరామర్శించారు. వైద్యుల నుంచి గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన తీరుపై అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితులకు అందుతున్న వైద్యం పట్ల ఆరా తీశారు. మరింత శ్రద్ధ వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు.

## రెస్టారెంట్ ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ



వరంగల్ అక్టోబర్ 31 మేజర్ (న్యూస్)లేబర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన తోరణం రెస్టారెంట్ ను అటవీ,పర్యావరణ,దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మట్లాడుతూ భోజన ప్రియులుకు నోరూరించే వంటకాల రుచులను ఆతిథ్యం అందించేందుకు తోరణం రెస్టారెంట్ ను ఏర్పాటు చేశామని, నాణ్యమైన,రుచికరమైన, భోజనం అందించడమే తమ లక్ష్యం అని నిర్వాహకులు పేర్కొన్నారు.కార్యక్రమంలో కార్పొరేటర్ వసుకుల బాబు,జిల్లా నాయకులు రడం భరత్ కుమార్, నవీనరాజ్,మీసాల ప్రకాష్, జున్ను వివేక్,రవి,మాజీ సర్పంచ్ గాజర్ల గోపి,దర్శనాల రవి,నిర్వాహకులు అఖిల్, వినయ్,శ్రావణ్ కుమార్ లు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన చల్లా ధర్మారెడ్డి



గీసుగొండ అక్టోబర్ 31 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని గట్టికిందిపల్లి గ్రామానికి చెందిన పులి అనిల్ మొన్న కురిసిన భారీ వర్షానికి వరద ప్రవాహంలో కొట్టుకుపోయి వరంగల్ శివనగర్ నేతాజీ స్కూల్ వద్ద మృత దేహం లభ్యం కాగా నేడు వారి అంత్యక్రియల్లో భాగంగా ఆయన స్వగ్రామానికి తరలిస్తున్న క్రమంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అనిల్ పార్ధీవ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో మండల బిఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండలో ఘనంగా ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



నెక్కొండ ,అక్టోబర్ 31 మేజర్ న్యూస్ (సూర్య): నెక్కొండ మండల కేంద్రంలో ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ కూడలిలో ఏఐటీఈసి జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు పతాకావిష్కరణ చేసిన అనంతరం మాట్లాడారు. 1920 అక్టోబర్ 31న దేశంలో ఆవిర్భవించిన ఏఐటీయూసీ నాటినుండి నేటి వరకు కార్మికుల హక్కుల కోసం వారి సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించి అనేక హక్కులను సాధించిందని అన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న నాలుగు కోట్ల విధానాన్ని రద్దు చేసే వరకు కార్మికులు పోరాడాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. అనంతరం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నెక్కొండ మండల కేంద్రంలో పండ్ల పంపిణీ నిర్వహించడం జరిగింది. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కందిక యాకయ్య మల్లయ్య సతీష్ రాజేష్ సారమ్మ నరసయ్య వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ జీవితం అందరికీ ఆదర్శప్రాయం



## దేశ ఐక్యత కోసం ప్రాణాలర్పించిన ధీరవనిత

## మంత్రి కొండా సురేఖ





వరంగల్, అక్టోబర్ 31, మేజర్ న్యూస్ సూర్య: ఇందిరమ్మ జీవితం యావత్ భారతీయులందరికీ ఆదర్శప్రాయమన దేశ ఐక్యత కోసం ప్రాణాలర్పించిన ధీరవనిత అని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం భారతదేశ తొలి మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా వరంగల్ కాశిబుగ్గ సెంటర్ లోని ఇందిరా గాంధీ విగ్రహానికి మంత్రి కొండా సురేఖ పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ దేశ ప్రధానిగా ఇందిరాగాంధీ అందించిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ గరిబీ హఠావో అనే నినాదంతో దేశంలోని ప్రతి పేద వాడి కడుపు నింపి ఆకలి తీర్చిన గొప్ప నాయకురాలు స్వర్గీయ ఇందిరా గాంధీ అని అన్నారు. భారతదేశపు కీర్తిని ప్రపంచం నలుమూలలా చాటి చెప్పిన ఉక్కు మహిళ ఇందిరమ్మ అని స్పష్టం చేశారు. ఆ మహనీయురాలు రాజకీయ, వ్యక్తిగత జీవితంలో ఎన్నో ఒడుదొడుకులను ఎదుర్కొని శక్తిమంతమైన నాయకురాలిగా భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచే స్థాయికి ఆమె ఎదిగిన తీరు మనకి ఎంతగానో స్ఫూర్తిదాయకమన్నారు. ఇందిరమ్మ ఈ దేశానికి అందించిన సేవలు నాటితరం నాయకులకే కాదు నేటితరం నాయకులకు సైతం ఆచరణీయమన్నారు. తన రాజకీయ జీవితంలో ప్రతి సందర్భంలోను ఇందిరమ్మను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్ళినట్టు వివరించారు. 1964లో ఆమె తండ్రి, భారత తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ మరణం అనంతరం ఇందిరా గాంధీ రాజ్యసభకు ఎన్నికై లాల్ బహదూర్ శాస్త్రి మంత్రిమండలిలో ప్రసారశాఖ మంత్రిగా ఆమె విశిష్ట సేవలు అందించారన్నారు. అనంతరం దేశంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో 1966లో మొదటిసారి ప్రధానమంత్రి పదవీ బాధ్యతలు స్వీకరించి దేశ మొదటి మహిళా ప్రధానిగా ఇందిరాగాంధీ చరిత్ర సృష్టించారన్నారు. కాగా, ఇందిరాగాంధీ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఎన్నో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టి మన భారత దేశ స్థితిని గతిని మార్చివేశారని కొనియాడారు. బ్యాంకుల జాతీయకరణ, జమీందారీ వ్యవస్థ రద్దు, రాజ భరణాల తొలగింపు వంటి గొప్ప విప్లవాత్మక పథకాలతో భారతదేశ అత్యున్నత ప్రధానమంత్రిగా నిరూపించుకున్నార న్నారు. ఈ దేశ ప్రజలు బాగుపడాలని ఎన్నో మంచి పనులు చేయడంతో ఆమెను ఆనాడు దేశ ప్రజలంతా ఇందిరానే ఇండియా అంటూ కీర్తించారని తెలిపారు. అయితే దేశంలో అంతర్గత తీవ్రవాదాన్ని రూపుమాపే చర్యల్లో భాగంగా 'ఆపరేషన్ బ్లూ స్టార్'లో అమృత్ సర్లోని గోల్డెన్ టెంపుల్ వద్ద చేపట్టిన సైనిక చర్య తర్వాత 1984 అక్టోబర్ 31న తన ఇద్దరు అంగరక్షకుల చేతిలో దారుణంగా హత్యకు గురయ్యారని వాపోయారు. ఆమె దేశభక్తి, ధైర్య సాహసాలు, దేశాభివృద్ధికి ఆమె చూపిన మార్గం ఇప్పటికీ దేశ ప్రజల హృదయాలలో శాశ్వతంగా నిలిచిపోయిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా మహిళలకు స్ఫూర్తినిచ్చే నాయకురాలిగా ప్రజల హృదయాల్లో నిలిచిపోయారు మన ఇందిరమ్మ అని చెప్పారు. భారతదేశ సమగ్ర అభివృద్ధికి తీసుకున్న కీలకమైన నిర్ణయాలు, సేవలను ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా మననం చేసుకుని ఉక్కు మహిళకు ఘనంగా నివాళి అర్పించాల్సిన అవసరం ఉందన్నారు. అయితే ఇందిరా గాంధీకి మన తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక అనుబంధం ఉందని గుర్తు చేశారు. 1980 ఎన్నికల్లో మన తెలంగాణ రాష్ట్రంలోని మెదక్ పార్లమెంట్ స్థానం నుంచి ఆమె ఎన్నికై ఈ దేశానికి ప్రధానిగా సేవలందించారన్నారు. ఈ నేపథ్యంలోనే మన రాష్ట్రంలో ఎన్నో కేంద్ర ప్రభుత్వ సంస్థలను ఆమె హయాంలోనే మనకు వచ్చాయని, ఆ విధంగా ఇందిరమ్మ మన రాష్ట్ర అభివృద్ధికి ఆనాడే పాటుపడ్డారన్నారు. ఇక ఈ దేశం ఐక్యంగా ఉండేందుకు ఆ మహనీయురాలు చేసిన కృషికి ఇందిరమ్మ పేరు మీద మన రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నదని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు అనే బృహత్తరమైన కార్యక్రమం మన ప్రజా ప్రభుత్వం సమర్థవంతంగా చేపడుతుందని మంత్రి కొండా సురేఖ అన్నారు.





## సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన

# మంత్రి సురేఖ, ఎంపీ, ఎమ్మెల్యే లు

హనుమకొండ సూర్యప్రతినిధి, అక్టోబర్ 31, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, తదితరులు ఘన స్వాగతం పలికారు. ఆరట్స్ కళాశాల మైదానానికి చేరుకున్న ముఖ్యమంత్రి మంత్రులకు స్వాగతం పలికిన వారిలో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు. హెలికాప్టర్ ద్వారా నగరంలోని పలు ప్రాంతాలను ఏరియల్ సర్వే చేశారు. ఆరట్స్ కళాశాల మైదానం నుంచి ప్రత్యేక వాహనంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, ఎంపీ ఎమ్మెల్యేలు వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు.









# కొయ్యూరు పోలీసుల ఆధ్వర్యంలో 2కె రన్

### సర్దార్ వల్లభాయ్ పటేల్ త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

### కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్

### ఎస్ఐ 2 రాజన్ కుమార్

మల్హర్, అక్టోబర్ 31 మేజర్ న్యూస్ సూర్య : సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా శుక్రవారం మండలంలోని కొయ్యూరు పోలీసులు 'రన్ ఫర్ యూనిటీ'' టుకే రన్ కార్యక్రమాన్ని కొయ్యూరు లో ఎస్ఐ వడ్లకొండ నరేష్, ఎస్ఐ 2రాజన్ కుమార్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వడ్లకొండ నరేష్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకొని దేశ ఐక్యతను, సమగ్రతను కాపాడుకో వాల్సిన బాధ్యత మన అందరి పై ఉన్నదని గుర్తుకు చేశారు. నేటి యువత తమ ఆరోగ్య పరిరక్షణ కోసం వ్యాయామాన్ని, యోగాను దైనందిక జీవనంలో భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. అనంతరం టుకే రన్ విజేతలకు బహుమతులు అందజేశారు. టుకే రన్ మొదటి బహుమతి కానిస్టేబుల్ బలరాం కు రూ 2000 /-రెండో బహుమతి కానిస్టేబుల్ నగేష్ కు రూ 1500/- మూడో బహుమతి కానిస్టేబుల్ మహేందర్ రూ 1000/- నాలుగో బహుమతి




సమ్మయ్య కు రూ 500 /- లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు పోలీసులు, వల్లెంకుంట, కొయ్యూరు, ఎడ్లపల్లి గ్రామాల యువత పాల్గొన్నారు.





# దేశాన్ని ఐక్యతగా ఉంచేందుకు వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చిరస్మరణీయం

### 5వ బెటాలియన్ లో ఘనంగా

### రాష్ట్రీయ ఏక్తా దివాస్ కార్యక్రమం

గోవిందరావుపేట, అక్టోబర్ 31 (మేజర్ న్యూస్ సూర్య) : దేశాన్ని ఐక్యతగా ఉంచేందుకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చిరస్మరణీయమని ఐదవ స్పెషల్ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ కే సుబ్రహ్మణ్యం అన్నారు. తెలంగాణ స్పెషల్ పోలీస్ ఐదవ బెటాలియన్ లో రాష్ట్ర ఏక్తా దివాస్ (జాతీయ ఐక్యత దినోత్సవం) కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బెటాలియన్ కమాండెంట్ కె. సుబ్రహ్మణ్యం సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి గౌరవ వందనం ఇవ్వడం జరిగింది. అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ ని స్మరించుకొని దేశాన్ని ఐక్యతగా ఉంచుటకు సర్దార్ వల్లభాయ్ చేసినటువంటి కృషిని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా బెటాలియన్ సిబ్బంది చేత జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాల్లో వ్యాసరచన పోటీల్లో



బహుమతులు సాధించినటువంటి తెలంగాణ మోడల్ స్కూల్, చల్వాయి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ బి. సీతారాం, అడిషనల్ కమాండెంట్ - అనిల్ కుమార్ రిజర్వ్ ఇన్స్పెక్టర్లు భాస్కర్, సాయిబాబు, వెంకటేశ్వర్లు, ఇతర బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.





### పోలీసుల ఆధ్వర్యంలో

### 2కె రన్ ఫర్ యూనిటీ ప్రోగ్రాం




మంగపేట, అక్టోబర్ 31, సూర్య(మేజర్ న్యూస్):సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా శుక్రవారం మంగపేట పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించగా ఎస్ ఐ టివిఆర్ సూరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భారత్ స్వతంత్ర దేశంగా ఏర్పడిన తరువాత కూడా సుమారు 565 రాజ్యాలు హైదరాబాద్ సంస్థానంలో కలిపి భారత్ లో విలీనం కాలేదని. దేశానికి మొదటి ఉప ప్రధాని, హోం శాఖ మంత్రిగా సర్దార్ వల్లభాయ్ పటేల్ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు, ఆటక్ నుండి కటక్ వరకు ఉన్న చిన్న చిన్న రాజ్యాలను భారతదేశంలో కలపడానికి విశేషమైన కృషి చేశారని అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన ధైర్యం, రాజకీయ చాణక్యం, స్థిరమైన సంకల్పం వల్లనే భారత యూనియన్ లో చిన్న చిన్న రాజ్యలన్నీ కలప గలిగారని భారత్ ను ఒక సర్వబౌమ దేశంగా ఏకికరించే మహోత్తర కార్యానికి పునుకుని సఫలికృతమయ్యారని తెలిపారు. కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు మరియు సివిల్, సిఆర్పీఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన ఏఎస్ఐ సురేందర్ రెడ్డికి ఘనంగా వీడ్కోలు



### పదవి విరమణ చేసిన పోలీసుల యొక్క సేవలు మరువలేనివి ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్

ములుగు క్రైమ్, అక్టోబర్ 31:( మేజర్ న్యూస్ సూర్య): పోలీస్ డిపార్ట్మెంట్లో 36 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకుని ఈరోజు పదవీ విరమణ చేసిన పోలీస్ కంట్రోల్ రూమ్ నందు విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ సురేందర్ రెడ్డి కి జిల్లా కేంద్రంలోని పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ లో ములుగు జిల్లా ఎస్పీ శాలువా కప్పి, జ్ఞాపికను బహూకరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరిష్.పి., ఐపీఎస్ మాట్లాడుతూ పోలీస్ కంట్రోల్ రూమ్ నందు విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ సురేందర్ రెడ్డి పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా సేవలందించి సర్వీస్ పూర్తి చేసుకుని ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీస్ విభాగంలో సుధీర్ఘ కాలంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువలేమని పదవీవిరమణ చేసిన మీరు పోలీస్ కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని అన్నారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా,పిల్లలకు దూరంగా ఉండి విధులు నిర్వహించినారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా మీ భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ బి ఇన్స్పెక్టర్ శంకర్, ఆర్ఐ స్వామి, పదవి విరమణ పొందిన సురేందర్ రెడ్డి గారి కుటుంబ సభ్యులు, తోటి సిబ్బంది పాల్గొన్నారు.

# ఐక్యత సామరస్య స్ఫూర్తితో ముందుకు సాగాలి

### కొత్తపల్లిగోరి ఎస్ఐ సాకపురం దివ్య ఘనంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహణ

కొత్తపల్లిగోరి(రేగొండ), అక్టోబర్ 31, మేజర్ న్యూస్ (సూర్య): ప్రజలంతా తమ జీవితంలో ఐక్యత, సామరస్య స్ఫూర్తితో ముందుకు సాగాలని కొత్తపల్లి గోరి ఎస్ఐ సాకపురం దివ్య సూచించారు. సర్దార్ వల్లభాయి పటేల్ 150వ జయంతిని జాతీయ ఐక్యత దినోత్సవంగా పురస్కరించుకొని, శుక్రవారం కొత్తపల్లిగోరి మండల కేంద్రంలో రన్ ఫర్ యూనిటీ (2కె రన్) కార్యక్రమం ఎస్సై దివ్య ఆధ్వర్యంలో జెండా ఊపి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సర్దార్ వల్లభాయి పటేల్ జాతీయ సమగ్రతకు ప్రతీక అని, స్వతంత్ర భారత నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారని, దేశభక్తి, త్యాగం, అంకితభావం ద్వారా ప్రజలను ఐక్యంగా ఉంచిన ఆయన ఆశయాలు మనందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. అలాగే యువతలో ఐక్యత, సామరస్య స్ఫూర్తి పెంపొందించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు అభివృద్ధి కార్యక్రమాల్లో అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని ఎస్ఐ దివ్య సూచించారు.




ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కొత్తపల్లిగోరి, జగ్గయ్యపేట పాఠశాలల విద్యార్థులు, గ్రామ నాయకులు, యూత్ నాయకులు, యూనియన్ నాయకులు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న పంటలు గొల్లుమన్న అన్న

నెక్కొండ అక్టోబర్ 31 మేజర్ న్యూస్ (సూర్య): ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికొచ్చే సమయంలో తుఫాను రూపంలో ముంచెత్తిన భారీ వర్షం తమ కష్టార్జితంనేలపాలు చేసిందని నెక్కొండ మండలం అప్పలరావుపేట గ్రామానికి చెందిన అన్నదాతలు గొళ్ళు మంటున్నారు. వందలాది ఎకరాల్లో వారి పంట ఈనె దశకు వచ్చిందని , తుఫాన్ తో కూడిన వర్షం వల్ల పడ్డ మొత్తం నేల పాలయ్యిందన్నారు. పంట ప్రారంభం నుంచి ఏదో సమస్య వెన్నడుతూనే ఉందనే ముఖ్యంగా యూరియా దొరకగా





చాలా రోజులు అవస్థలు పడ్డామన్నారు .ఎలాగోలా ఒక్కో సమస్యను అధిగమించే పంట చేతికి తెచ్చుకుంటున్నామని సంబరపడుతున్న దశలో ఇలా ప్రకృతి ఆగ్రహించిందని వాపోయారు. వందలాది ఎకరాలలో పత్తి మిర్చి వారి పంటలు నాశనమయ్యాయి వేణుగోపాల్ తదితరులు వేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పుదానంగా ఆదుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.

## కాంగ్రెస్ కండువా కప్పుకున్న బిఆర్ఎస్ ,బిజెపి నాయకులు



వాజేడు అక్టోబర్ 31 మేజర్ న్యూస్ సూర్య; ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని పేరూరు పంచాయతీలోని బిజెపి టిఆర్ఎస్ పార్టీల నుండి పలువురు నాయకులు కాంగ్రెస్ చేరారు. కోరం పగిడయ్య బిజెపి నాయకుడు ఆత్మకూరి ప్రవీణ్, ఆత్మకూరి రాఘవ రాజు ,గొబ్బూరి రఘుపతి, కుర్సం రాంబాబు ,తునూరి జయరాజు లకు కాంగ్రెస్ పార్టీములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి చేరిన పలు కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాదరాజు కాంగ్రెస్ పార్టీ వాజేడు మండల మాజీ అధ్యక్షులు దాట్ల సీతారామరాజు సొసైటీ ఉపాధ్యక్షులు వత్సవాయి జగన్నాథరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్కే కాజావలి కాకర్లపూడి కళ్యాణ్ నల్లగాసి రమేష్ కురుసం కృష్ణమూర్తి బంధం కృష్ణ వెంకటేశ్వర్లు.

## కాంగ్రెస్ నేత తండ్రి దశదిన కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి



గోవిందరావుపేట, అక్టోబర్ 31 (మేజర్ న్యూస్ సూర్య): మంత్రి దనసరి సీతక్క ఆదేశాలమేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచన మేరకు మండలంలోని కోటగడ్డ గ్రామంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దాసరి సుధాకర్ తండ్రి దాసరి వీరయ్య దశదిన కార్యక్రమం ఏర్పాటు చేయగా ఇట్టి కార్యక్రమానికి ములుగు జిల్లా కార్మిక శాఖ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరై దాసరి వీరయ్య చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింత క్రాంతి, జిల్లా మహిళా కార్యదర్శి మాజీ ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మి అనిల్ యాదవ్, జిల్లా కార్యదర్శి సూది రెడ్డి జనార్ధన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గొంది కిరణ్, పసర గ్రామ యూత్ అధ్యక్షులు కొల్లు శ్రీనివాస్ రెడ్డి,నాయకులు తండా కృష్ణ, దేపాక కృష్ణ తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోపై విచారణ చేపట్టిన జిల్లా పంచాయతీ అధికారి



రాయపర్తి అక్టోబర్ 30 మేజర్ న్యూస్ సూర్య : మండలం ఎంపీడీవో జి కిషన్ నాయక్ పై అదే కార్యలయం లో టైపిస్ట్ గా పని చేస్తున్న స్వప్న తనను మానసికంగా వేధిస్తూ అక్రమంగా డబ్బులను వసూలు చేశారని ఇటివల జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసింది. దీనితో జిల్లా కలెక్టర్ సత్య శారదా ఆదేశాల మేరకు విచారణ అధికారి జిల్లా పంచాయితీ అధికారి కల్పన శుక్రవారం ఎంపీడీవో కార్యాలయ సిబ్బందిని,పలువురు పంచాయితీ కార్యదర్శులను విడి విడిగా విచారించారు. ఇట్టి విచారణ నివేదికను జిల్లా కలెక్టర్ కు సమర్పించడం జరుగుతుందని తెలిపారు

# దేశ సమ్రగతకు, ఐక్యతకు
# స్ఫూర్తి సర్దార్ వల్లభాయ్ పటేల్

**పటేల్ సేవలను ప్రజలు, యువత ఆదర్శంగా తీసుకోవాలి**

**దేశ ఐక్యతకు, సమగ్రతకు వల్లభాయ్ పటేల్ కృషి**

**పసరా సీఐ పత్తిపాక దయాకర్**

**రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఐ దయాకర్**



గోవిందరావుపేట, అక్టోబర్ 31 (మేజర్ న్యూస్ సూర్య) : దేశ ఐక్యతకు, సమగ్రతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చిరస్మరణీయమని పసర సర్కిల్ ఇన్స్పెక్టర్ పత్తిపాక దయాకర్ అన్నారు. మండలంలోని పసర గ్రామం నుండి గోవిందరావుపేట తాసిల్దార్ కార్యాలయం వరకు శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా త్రీ కే రన్ కార్యక్రమాన్ని పసర సీఐ పత్తిపాక దయాకర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో యువత పసరా గ్రామంలోని కాకతీయ వాకర్స్ అసోసియేషన్, పోలీస్ సిబ్బంది, యువకులు, విద్యార్థులు సుమారు 350 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. యువతకు స్ఫూర్తినిచ్చే పాటలతో త్రీ కే రన్ ఎంతో ఉల్లాసంగా సాగింది. ఈ కార్యక్రమంలో పసర, తాడువాయి స్టేషన్ హౌస్ అధికారులు అచ్చ కమలాకర్, శ్రీకాంత్ రెడ్డి, ఎస్సులు పాల్గొన్నారు. 3 కె రన్ అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిని ఉద్దేశించి పసరా సిఐ దయాకర్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషిని వివరించారు ఆయన 150 వ జయంతి సందర్భంగా ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం వల్ల అతనికి ఘనమైన నివాళి అర్పించినట్టు అవుతుందని తెలిపారు నేటి తరానికి ఆయన ఆలోచనలు విలువలు స్ఫూర్తిదాయకమని వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్ఐలు పుట్టా సతీష్, ఆంజనేయులు, మధుకర్, కానిస్టేబుల్స్ ఓంకార్, రతన్, మధు, సోమేశ్వర్, అశోక్, సంధ్య, తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.








## విద్యుత్ సరఫరా లో అంతరాయం



కన్నాయిగూడెం, అక్టోబర్ 31(మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల వ్యాప్తంగా శనివారం రోజున విద్యుత్ మరమ్మ త్తుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కన్నాయి గూడెం అసిస్టెంట్ ఇంజనీర్ స్వామి తెలిపారు. ఏటూరునాగారం నుండి ఏటూరు వరకు కొత్త 11కేవీ లైన్ పనుల కోసం శనివారం ఉదయం 10:30నిముషాల నుంచి మధ్యాహ్నం 1:30నిముషాల వరకు మరియు భోజన విరామం అనంతరం 2:30నిముషాల నుంచి సాయంత్రం 4:30నిముషాల వరకు ఏటూరు, కన్నాయిగూడెం సబ్ స్టేషన్ పరిధిలో విధ్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. మండలంలోని రైతులు తమ వ్యవసాయ పనులకు తాము సూచించిన సమయాల్లో త్రాగు నీరు అందుబాటులో ఉంచుకొని విద్యుత్ సిబ్బందికి సహకరించగలరని ఏఈ స్వామి పత్రికా ప్రకటన రూపంలో తెలియపరిచారు.

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాం

**టీపీటీఎఫ్ తాడ్వాయి మండల కమిటీ ఎన్నిక**

**జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె నాగరాజు**



తాడ్వాయి అక్టోబర్ 31మేజర్ న్యూస్ సూర్య : ఉపాధ్యా యులు ఎదుర్కొంటున్న సమ స్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని జిల్లా ప్రధాన కార్యద ర్శి పల్లె నాగరాజు అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడు తూ తెలంగాణ ప్రోగ్రెస్సివ్ టీచ ర్స్ తాడ్వాయి మండల కమిటీనీ ఎన్నిక చేసినట్టు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు.మండల అధ్యక్షులుగా పంజాల మహేందర్, ప్రధాన కార్యదర్శిగా అజ్మీర రాజన్నను నియమించినట్టు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న ఉపాధ్యాయుల,విద్యారంగా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ మండలంలో సంఘం బలోపేతానికి కృషి చెయ్యాలన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ మా నియామకానికి సహకరించిన జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా కమిటీ ఆదేశాలను పాటిస్తూ సంఘం బలోపేతం కోసం కృషిచేస్తాము అన్నారు.

# దళిత బంధు సాధన సమితి నాయకుల ముందస్తు అరెస్ట్

కాటారం, అక్టోబర్ 31, మేజర్ సూర్య న్యూస్: మండల కేంద్రంలో దళిత బంధు సాధన సమితి నాయకులను పోలీసులు శుక్రవారం ముందస్తు అరెస్ట్ చేశారు. దళిత బంధు నిధులు విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఇంటి ముట్టడికి దళిత బంధు సాధన సమితి పిలుపునియ్యగా పోలీసులు ముందస్తు అరెస్టు చేసినట్లు నాయకులు రామిళ్ళ కిరణ్, బొడ్డు రాజబాబు, చిట్యాల సమ్మయ్య, దుర్గారావు తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షు లు రామిళ్ళ కిరణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ మేనిఫెస్టో పెట్టిన అంబేద్కర్ అభయహస్తం పథకం ఇవ్వాల్సింది పోయి బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఇచ్చిన దళిత బంధు అకౌంట్లను ఫ్రీజ్ చేపించి దళితులను మరోసారి మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ కి, మేనిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిల్ల శ్రీధర్ బాబు దక్కుతుందని ఆరోపించారు. ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తన నియోజకవర్గంలో దళితల మీద ఉన్న ప్రేమతో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక దళిత బంధు లబ్ధిదారులకు నిధులు ఇచ్చినట్లు తెలిపారు. మంథని నియోజకవర్గంలో మంత్రి శ్రీధర్ బాబు లబ్ధిదారులకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాటారం సబ్ డివిజన్ పరిధిలోని అక్రమ అరెస్టు అయిన దళిత బంధు సాధన సభ్యులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మంథని నియోజకవర్గం లో దళిత బంధు లబ్ధిదారుల ఫ్రీజైనా అకౌంట్లో మళ్లీ యాక్టివ్ చేసి లబ్ధిదారులకు డబ్బులు ఇవ్వాలని లేకుంటే మంత్రి శ్రీధర్ బాబు దళిత ద్రోహిగా ఈ నియోజకవర్గంలో మిగిలి పోతారని హెచ్చరించారు. ఈ సందర్భంగా చిట్యాల సమ్మయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో చేర్చిన అంబేద్కర్ అభయ హస్తం పథకం ఇవ్వాల్సింది పోయి మాకు మంజూరైన నిధులను ఎందుకు



విడుదల చేయట్లేదు అని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో దళితుల ఆగ్రహ జాలులకు గురికావడం తథ్యం అని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల ముందే దళిత బంధు లబ్ధిదారులకు దళిత బంధు నిధులు మంజూరు చేసి దళితుల అభ్యున్నతికి తోడ్పడాలని లేనిపక్షంలో రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరు 6 గ్యారంటీల అమలులో ప్రభుత్వ విఫ్లమైందని ప్రతి గ్రామానికి వెళ్లి ప్రభుత్వాన్ని ఎండగట్టి దిశగా ముందుకెళ్తామని ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నట్లు తెలిపారు.

# అలంకానిపేటలో దెబ్బతిన్న పంటల పరిశీలన



నెక్కొండ అక్టోబర్ 31 మేజర్ న్యూస్ (సూర్య):మొంథా తుఫాన్ మూలంగా నెక్కొండ మండలం అలంకానిపేటలో దెబ్బతిన్న పంటలను టిఆర్ఎస్ నాయకులు శుక్రవారం పరిశీలించి రైతులకు ధైర్యం చెప్పారు. బిఆర్ఎస్ మండల నాయకులు, అలంకానిపేట మాజీ సర్పంచ్ మాదాసు రవి పార్టీ నాయకులతో కలిసి పంట క్షేత్రాలను పరిశీలించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. గత రెండు రోజులుగా మొంథా తుఫాన్ మూలంగా నెక్కొండ మండలములో నష్టపోయిన పత్తి, మొక్కజొన్న, వరి రైతాంగాన్ని ఆదుకోవాలని, అలాగే తడిసిన ధాన్యాన్ని,మొక్కజొన్నలను ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలా ధ్వారా కొనే విధంగా చర్యలు చేపట్టాలని, పత్తిని ఎలాంటి గ్రేడ్ లేకుండా సీసీఐ ద్వారా ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చెయ్యాలని మాదాసు రవి డిమాండ్ చేశారు.మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు భారీ వర్షాల మూలంగా మండలములోని అలంకానిపేట గ్రామములో దెబ్బ తిన్న పంట చేలను, గ్రామ పార్టీ ఆధ్వర్యంలో క్షేత్ర స్థాయి పర్యటన చేసి రైతులకు భరోసా నిచ్చి పరామర్శించడం జరిగిందన్నారు. రైతులు అరుకాలం శ్రమించి కష్టపడి తాము వేసిన పంటలు చేతికి వచ్చే సమయంలో ఈ తుఫాన్ మూలంగా పంటలు మొత్తం దెబ్బతిన్నన్నాయన్నారు రు.వరి పంట మొత్తం కోత దశకు వచ్చిన ఈ సందర్భంలో నేల వాలిపోయి పూర్తిగా వరి పంట ధ్వంసం అయిందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పంటలు నష్టపోయిన రైతుల పంటలను యుద్ధ ప్రాతిపదికగా సర్వే జరిపించి పంట నష్టం అంచనాలు వేసి నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని కోరారు.

గత కెసిఆర్ ప్రభుత్వములో నష్టపరిహారం క్రింద రాజకీయాలకు అతీతంగా నష్ట పోయిన ప్రతి రైతుకు 10,000రూపాయల చొప్పున పరిహారం పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణి చేయడం జరిగిందని , అప్పటి కంటే ఇప్పుడు అధిక నష్టం వాటిల్లిందని, స్థానిక కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి నష్టపోయిన రైతంఘానికి నష్ట పరిహారం అందించి తమ చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ నీటి సంఘం చైర్మన్ మంగిశెట్టి రాజారాం ఆదర్శ రైతులు గాజుల గోపాలు నరెడ్ల ఉప్పలయ్య మంగిశెట్టి కొమ్మలు సూరం సాంబరెడ్డి చీకటి ఉపేందర్ గాజుల కర్ణాకర్ అంబాల సురేష్ మర్రి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## రన్ ఫర్ యూనిటీ ప్రారంభించి పాల్గొన్న ములుగు జిల్లా ఎస్పీ





ములుగు క్రైమ్, అక్టోబర్ 31: (మేజర్ న్యూస్ సూర్య): సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలో రన్ ఫర్ యూనిటీ టు కే రన్ కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి., ఐపిఎస్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ టు కే రన్ లో విద్యార్థులు,యువత పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి జిల్లా ఎస్పీ పాల్గొన్నారు. టు కే రన్ కార్యక్రమం జీవంతరావుపల్లి క్రాస్ నుండి మొదలై ములుగు పట్టణ కేంద్రంలో కోర్టు కాంప్లెక్స్ వరకు వెళ్లి తిరిగి బండారుపల్లి క్రాస్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈరోజు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, దీని ద్వారా సర్దార్ వల్లభాయ్ పటేల్ కి ఘనమైన నివాళి అర్పిస్తున్నట్లు తెలియచేశారు. దేశ ఐక్యత, సమగ్రతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని, ఆయన ఆలోచనలు, విలువలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈకార్యక్రమం లో ములుగు సీఐ సురేష్, ములుగు ఎస్ హెచ్ ఓ వెంకటేశ్వరరావు , వెంకటాపూర్ ఎస్హెచ్ఓ రాజు, ఎస్.ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు,యువత పాల్గొన్నారు.

## నెక్కొండలో ఘనంగా ఇందిరా గాంధీవర్ధంతి వేడుకలు



నెక్కొండ అక్టోబర్ 31 మేజర్ న్యూస్ (సూర్య): మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు శుక్రవారం నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయి కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ ,డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్ విచ్చేసి ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, మండల కోశాధికారి కెవి సుబ్బారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్ ,ఉపాధ్యక్షులు పోలిశెట్టి బాను ,నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్ ,రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి ,బొమ్మెరబోయిన రమేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుంటుపల్లి ప్రభాకర్ రావు ,ముప్వ వెంకటేశ్వర్ రెడ్డి, మైనారిటీ నాయకులు మహమ్మద్ అన్వర్, మహమ్మద్ ఆఫ్జల్, ఈదునూరి ప్రభాకర్, రామరాపు రాము, తాళ్లపెల్లి భాస్కర్ గౌడ్ ,మునిని సారయ్య రెడ్లవాడ గ్రామ పార్టీ అధ్యక్షులు రావుల రాజు తదితరులు పాల్గొన్నారు.



## గుంతలు పడిన రోడ్డుపై మేరం పోయించిన మిల్లు యజమాని

జఫర్ గడ్, అక్టోబర్ 31 మేజర్ న్యూస్ సూర్య:మండల కేంద్రం నుండి ఓబ్లాపూర్ -తమ్మడపల్లి -జీ వెళ్ళే ప్రధాన రహదారిలో పెద్ద గుంత ఏర్పడడంతో స్థానిక రైస్ మిల్లు యజమాని గందె సీతారాములు అండ్ సన్స్ మొరం పోయించారు.రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు దివిటిపల్లి క్రాస్ నుండి ఓబ్లాపూర్ -తమ్మడపల్లి-జీ ప్రధాన రహదారిలో పెద్ద గుంత ఏర్పడి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇది గమనించిన స్థానిక మిల్లు యజమాని ట్రాక్టర్ మొరం తెప్పించి గుంతను పూడ్చివేయించారు.మిల్లు యజమాని చేసిన పనికి పలువురు అభినందనలు తెలిపారు.



## చెకుముకి సైన్స్ సంబరాలు 2025 పోస్టర్ ఆవిష్కరణ



వరంగల్ అక్టోబర్ 31 మేజర్ న్యూస్ (సూర్య)జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చెకుముకి 2025 పోస్టర్ ను ఉపాధ్యాయులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఖిలా వరంగల్ మండల ఇంచార్జ్ కుమారస్వామి మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక తెలంగాణ చెకుముకి సైన్స్ సంబరాలు 2025 బాలబాలికల విద్య విజ్ఞానం వికాసం కోసం పాఠశాల స్థాయిలో నవంబర్ 27,మండల స్థాయిలో నవంబర్ 2,జిల్లా స్థాయిలో నవంబర్ 28,రాష్ట్రస్థాయి సంబరాలు 2025 డిసెంబర్ 12 నుండి 14 వరకు కరీంనగర్ లో జరుగుతాయని తెలిపారు.అనంతరం పాఠశాల ఇన్చార్జ్ హెచ్ఎం రఫిక్ మాట్లాడుతూ సైన్స్ పై అభిరుచిని పెంపొందించే లక్ష్యంతో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సంబరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఇలాంటి కార్యక్రమాలతో బాల బాలికలు కొత్త కొత్త విజ్ఞానాన్ని సంపాదిస్తారని అన్నారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తస్లీమ్ఆరా, ఇందిరా, వెంకన్న,జాటోతు లకుపతి,ఊహ,షమీం సుల్తానా, వివేక్,ఫర్జానా ,చందన తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు సాధన సమితి నాయకుల అరెస్టు

### అక్రమ అరెస్టులు హేయం



మల్హర్, అక్టోబర్ 31 మేజర్ న్యూస్ సూర్య : దళిత బంధు సాధన సమితి భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు నౌళ్ళ సంపత్, దళిత బంధు నాయకులు మంథని సమ్మయ్య ను శుక్రవారం కొయ్యూరు పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా దళిత బంధు సాధన సమితి జిల్లా అధ్యక్షులు నౌళ్ళ సంపత్ మహరాజ్ మాట్లాడుతూ ఫ్రీజింగ్ లో ఉన్న దళిత బంధు నిధులను విడుదల చేయాలని రెండు సంవత్సరాలుగా అనేక పోరాటాలు చేస్తున్న ఈ ప్రభుత్వం పెడచెవిన పెడుతుందని ఈ ప్రాంతం నుండి ఉన్న ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దళిత బంధు పథకం అమలుకు చొరవ చూపకుండా దళిత బంధు సాధన సమితి నాయకులను అక్రమ అరెస్టులు చేపించడం హేయమైన చర్య అని మండి పడ్డారు. అక్రమ అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదని దళిత బంధు నిధులను విడుదల చేసి చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేసేదాక పోరాటాన్ని ఆపేది లేదని తెలిపారు.

# ప్రతి ఎకరాకు యాభై వేల రూపాయలు ఇవ్వాలి

**– బిజెపి ఆత్మకూరు మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి**



ఆత్మకూరు అక్టోబర్ 31, మేజర్ న్యూస్ (సూర్య): శుక్రవారం ఆత్మకూర్ మండలంలోని ఆత్మకూరు,కామారం, తిరుమలగిరి పలు గ్రామాలలో మొంథా తుఫాన్ కారణంగా నీట మునిగిన నష్టపోయిన రైతన్నల వరి,పత్తి మరియు పంటలను బిజెపి ఆత్మకూరు మండల శాఖ అధ్యక్షులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు పర్యటించి నష్టపోయిన పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మొంథా తుఫాన్ కారణంగా కురిసినటువంటి భారీ వర్షాలకు వరి పత్తి నీటిలో మునిగి నష్టం వాటిల్లడం జరిగింది. కావున నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరానికి యాభై చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం దేశం మొత్తం అమలవుతున్నా, రాష్ట్రంలో అమలు చేయక, రైతులను ఆదుకోలేక చేతులెత్తేస్తున్న తెలంగాణ రాష్ట్ర సర్కారు ఆత్మకూరు మండలంలో రైతులను పరామర్శించిన భారతీయ జనతా పార్టీ నాయకులు.ఇటీవల మొంథా తుపాన్ కారణంగా ఆత్మకూరు మండలంలోని పలు గ్రామాలలో చేతికొచ్చిన వరి పంటలు నేలకొరిగి చేతికి రాకుండా అయ్యాయి. రాష్ట్రంలో లిఫసల్ భీమా యోజన పథకం అమలు చేయాలని తెలిపారు. దానివల్ల నష్టపోయిన రైతులకి తక్షణ సాయం అందుతుందని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దాంతో అప్పులపాలై మనోవేదనకి గురికాకుండా ఉండటం కోసం ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం తెచ్చారు. దీని ద్వారా రైతులకు మేలు జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వానికి రైతులపై ఏమాత్రం అభిమానం ఉన్న రాష్ట్రంలో ఫసల్ భీమా యోజన పథకం అమలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే వ్యవసాయ అధికారులను అన్ని గ్రామాలకు పంపి పంట నష్టాన్ని అంచనా వేసి తక్షణం సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, మండల ఉపాధ్యక్షులు పిసాల సాంబయ్య, భూత్ అధ్యక్షులు బూర దశరథం, భయ్యా శ్రీనివాస్, కుక్కల కుమారస్వామి ,బూర రామనాథం, టెంకురాల రామారావు ,దూధాటి తిరుపతి ,మాసంపెల్లి రాజేశ్వరరావు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి

**– వరదల్లో చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియా అందించాలి**

**– అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్**

భీమదేవరపల్లి, అక్టోబర్ 31(మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలంలో మొంథా తుఫాను ప్రభావం తీవ్రంగా ఉండటంతో పంటలు పెద్దఎత్తున నాశనమయ్యాయని, బాధిత రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ అన్నారు. శుక్రవారం ముల్కనూరులో మీడియాతో మాట్లాడిన ఆయన, నీట మునిగిన పంటల కోసం ఎకరాకు రూ. 50 వేల నష్టపరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను చేతికి వచ్చే సమయంలో విపత్తుకర తుఫాను దెబ్బతీసిందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలు, వరదల వల్ల పంటలే కాదు, ప్రజల జీవితాలు కూడా క్షీణించాయని తెలిపారు. తుపానులో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భీమదేవరపల్లి మండల కేంద్రానికి చెందిన ప్రణయ్–కల్పన దంపతులు, కొత్తపల్లి గ్రామానికి చెందిన అప్పని నాగేంద్రం, మల్లంపల్లి గ్రామానికి చెందిన పుల్లూరి రామకృష్ణ కుటుంబాలకు వెంటనే నష్టపరిహారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా భవిష్యత్తులో ఇలాంటి విపత్తులు పునరావృతం కాకుండా కల్వర్ట్ ప్రాంతాల్లో శాశ్వత చర్యలు చేపట్టి ప్రజల ప్రాణ భద్రతను నిర్ధారించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. రైతు కష్టాన్ని ప్రభుత్వం అర్థం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, ఉత్పత్తి దశలో పంట నాశనం కావడం రైతు జీవితాన్ని దెబ్బతీస్తుందని చెప్పారు. నష్టపరిహారం ప్రక్రియను ఆలస్యం చేస్తే రైతులు తీవ్ర సంక్షోభం లోకి నెట్టబడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు దయాకర్, డ్యాగల సారయ్య, సుధాకర్, వెంకట స్వామి, జగదీష్, లక్ష్మీనారాయణ, బిక్షపతి, చక్ర పాణి, నగేష్, రాజశేఖర్, సుధాకర్, స్వామి పాల్గొన్నారు.



# రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**– బిఆర్ఎస్ మండల మీడియా ఇంచార్జ్ మహేష్**



నెల్లికుదురు అక్టోబర్ 31 మేజర్ న్యూస్(సూర్య) మెంథాతుఫాను సృష్టించిన బీభత్సం నుండి రైతాంగాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ మండలం మీడియా ఇంచార్జ్ ఎడ్ల మహేష్ అన్నారు.శుక్రవారం విలేకరులతో అయన మాట్లాడుతూ ప్రజాపాలనలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనాస్పందించి తుఫాన్ కారణంగా నష్టపోయినరైతులందరిని ఆదుకోవాలని అన్నారు. రైతులు పంట మొదలు పెట్టినప్పటి ఎండనక వాననక కష్టపడి అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి, పంట చేతికి వచ్చే సమయానికిచేతికి వచ్చిన పంట నీటి పాలు అయ్యేసరికి దిక్కు తోచని స్థితిలో రైతులు ఉన్నారని అన్నారు.తుఫాను ప్రభావంతోపంటలన్నీ నీటిపాలై రైతులకు వారే నష్టాన్ని మిగిల్చాయని, రైతులను వారి పంటలను పరిశీలించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎదల్ల యాదవ రెడ్డి



నెల్లికుదురు అక్టోబర్ 31 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని నైనాల గ్రామానికి చెందిన ఉడుత యాకాలు లింగమ్మ దంపతుల కుమారుడి వివాహ మహొత్సవ వేడుకలుదంతలపెల్లి లోని సాయిరాం బృందావనంగార్డెన్స్ లో జరిగేక్రమంలో గురువారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్లయాదవ రెడ్డివివాహానికి హాజరై నూతన వధూవరులు ఉడుతమహేష్,శ్రావణిలను ఆశీర్వదించారు.టిఆర్ఎస్ శ్రేణులు యాసం రమేష్,చిర్ర శ్రీనివాస్, పెరుమాండ్ల ఉపేందర్,అజయ్, నూతన వధూవరులను ఆశీర్వది ంచారు. ఈ కార్యక్రమంలో కారోబార్ల సంఘం మండల నాయకులు పాల్గొన్నారు.

# పుట్టినరోజునే దంపతులు వాగులో మృతి

**– మృతదేహాలు గుర్తింపు**





భీమదేవరపల్లి, అక్టోబర్ 31(మేజర్ న్యూస్ సూర్య) : మొంథా తుఫాన్ వల్ల కురిసిన భారీ వర్షాలకు మోత్కులపల్లి వాగులో దంపతుల మృతదేహాలు శుక్రవారం ఉదయం మల్లంపల్లి గ్రామంలో లభించాయి. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ఇసంపల్లి ప్రణయ్ (28), సిద్ధిపేట జిల్లా అక్కన్నపేట మండలం మ్యాక కల్పన (24) గల దంపతులు రెండు సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్నారు. అక్టోబర్ 29న కల్పన పుట్టినరోజు సందర్భంగా బైకుతో భీమదేవరపల్లి నుంచి అక్కన్నపేటకు బయలుదేరిన సమయంలో మొంథా తుఫాన్ కారణంగా కొత్తకొండ నుంచి మల్లారం దారిలో రోడ్డు కూలిపోయింది. దంపతులు యూటర్న్ తీసుకొని కొత్తకొండ–ధర్మారం మార్గములో ప్రయాణిస్తుండగా, మోత్కులపల్లి కల్వర్టు దగ్గరి వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నట్లు గుర్తించి వాగు దాటేందుకు ప్రయత్నించారు. శక్తిమంతమైన ప్రవాహంలో చిక్కుకుని ఇద్దరూ కొట్టుకుపోయారు. తదుపరి రోజున బైక్ వాగులో కనిపించడంతో స్థానిక రైతు పోలీసులకు సమాచారం అందించాడు. రెస్క్యూ ఆధారంగా శుక్రవారం ఉదయం మృతదేహాలు చెరువులో కనుగొనబడ్డాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తును చేపట్టారు. మొంథా తుఫాన్ కారణంగా మండలంలో వాగులు, కాలువలు, చెరువులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ప్రయాణికులు, రైతులు ముఖ్యంగా జాగ్రత్త వహించాలని అధికారులు హెచ్చరించారు.

# సమాచార శాఖలో వివిధ సేవల్లో పని చేసిన
# కలవల శ్రీనివాసరావు రాజ్యలక్ష్మికి ఘన సన్మానం

- సమాచార శాఖలో శ్రీనివాస్ రావు చేసిన సేవలు అభినందనీయం
- టీజేయు,వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి బూస రమేష్ యాదవ్




జనగామటౌన్ అక్టోబర్ 31 మేజర్ న్యూస్ సూర్య : జనగామ జిల్లా కేంద్రంలో సమాచార శాఖలో వివిధ హోదాలో పనిచేసిన కలవాలా శ్రీనివాస్ రావురాజ్యలక్ష్మి, పదవి విరమణ కార్యక్రమం కలెక్టర్ ఇంటిగ్రేటెడ్ ఆఫీసులో ఘనంగా జరిగింది, ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఇంచార్జ్ భూస రమేష్ యాదవ్, జనగామ జిల్లా అధ్యక్షుడు కుంభం రమేష్ యాదవ్ ప్రధాన కార్యదర్శి మంచికట్ల రాజేష్,ఆధ్వర్యంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ తరపున ఘనంగా సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లా టీజేయు, ఇన్చార్జి రమేష్ యాదవ్ మాట్లాడుతూ, కలవాల శ్రీనివాస్ రావు, గత మూడు సంవత్సరాలుగా జనగామ జిల్లా సమాచార అధికారిక వచ్చి అతి తక్కువ సమయంలో అందరికీ సుపరిచితుడు అయ్యాడు అని, ఆయన జర్నలిజంలో ఎప్పుడూ నిత్య విద్యార్థి అని ప్రతిదీ ఆచితూచి వార్తలు రాస్తాడు అని అందరికీ కలుపుకోలుగా ఉంటూ జిల్లాలో మంచి సేవలు అందించాడని అతను ఎక్కడున్నా ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతోటి నిండు నూరేళ్లు సుఖసంతోషాలతోటి సంతోషంగా జీవించాలని ఆయన మనకు అందించిన సేవలు ఎంతో అభినందనీయం అన్నారు.

# ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

- పాల్గొన్న రాష్ట్ర యువజన నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి
- ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ
- మండల కేంద్రంలో రోడ్లు గుంతలు పడి ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే పరిష్కరించాలి

బచ్చన్నపేట అక్టోబర్ 31 మేజర్ న్యూస్ (సూర్య) : బచ్చన్నపేట మండల కేంద్రంలోని లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మండల ఇంచార్జ్ బండ కింది హరిబాబు గౌడ్ అధ్యక్షతన మాజీ ఎంపీటీసీ మహమ్మద్ మసూద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమం లో రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకటాచారి తో కలిసి పాల్గొని మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు, అనంతరం బచ్చన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు మొన్న పోచన్నపేట ప్రభుత్వ పాఠశాలలో జరిగిన సంఘటనలో వెంటనే స్పందించి ఎలాంటి ప్రమాదం జరగకుండా చూసుకున్న మెడికల్ ఆఫీసర్, సిబ్బందిని అభినందించారు బచ్చన్నపేట టౌన్ లో రోడ్డు గుంతలు పడి ప్రమాదాలు జరుగుతున్నాయని ఈ రోడ్డును వెంటనే రిపేర్ చేయించాలని ఆర్ అండ్ బి, డి ఈ,కి ఫోన్లో మాట్లాడి తొందరగా రోడ్డు బాగు చేయించాలని కోరారు అనంతరం కట్కూర్ గ్రామంలో ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు గ్రామంలో సీనియర్ నాయకుడు రాచూరి రాజయ్య కు శస్త్ర చికిత్స జరగగా ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు తర్వాత కాంగ్రెస్ నాయకుడు జంగిలి స్వామి కుమార్తె వివాహానికి హాజరై ఆశీర్వదించారు నమస్తే తెలంగాణ విలేకరి సోదరుడి కుమారుని వివాహ విందుకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు హౌసింగ్ పీడీకి ఫోన్లో మాట్లాడి కొన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ళకు లొకేషన్ రాకుండా లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్రమంలో తొందరగా పరిష్కరించమని కోరారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య,జంగిటి విద్యనాథ్, మాజీ ఎంపీటీసీ నల్లగొని బాలకిషన్ గౌడ్,కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పెనింటి నారాయణరెడ్డి , పట్టణ అధ్యక్షులు మహాత్మ చారి, కొడవటూర్ దేవస్థాన చైర్మన్ మల్లారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎద్దు హరీష్ కుమార్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు వేణు వందన, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ గౌస్, దిడిగా రమేష్, బందారం క్రాంతి,యూసుఫ్,వేముల బాలరాజ్, గుర్రం బాలరాజ్, అంబాల ఆగయ్య, దేవరకొండ రమేష్,ఇజ్జగిరి రాములు, రమేష్ రెడ్డి, రాము, అల్వాల రమేష్,నిమ్మ కరుణాకర్ రెడ్డి, వెంకటయ్య, మట్టి బాలరాజు,దతరపు నరేష్,నీల రమేష్,భాస్కర్ రెడ్డి,మల్లేష్ గౌడ్, జిల్లా రాజయ్య,పుట్ట నరసింహులు, బాబు,నజీర్ జహంగీర్, పరమేశ్వర్, నాగుల్ మీరా, గంగారబోయిన శ్రీనివాస్, సోషల్ మీడియా మండల కన్వీనర్ కనకరాజు, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఎంఆర్ఓకు ఆత్మీయ సత్కారం



డోర్నకల్ అక్టోబర్31: మేజర్ న్యూస్ (సూర్య) : డోర్నకల్ ఎంఆర్ఓ ఇమ్యానుయేల్ రిటైర్మెంట్ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల.శ్రీనివాస్ యాదవ్,సుమీర్ కుమార్ జైన్,డోర్నకల్ ఎంఆర్ఓ ఇమ్మానియేల్ గారు ఈరోజు రిటైర్మెంట్ అవుతున్న సందర్భంగా బత్తుల.శ్రీనివాస్ యాదవ్,సుమీర్ కుమార్ జైన్ యలమద్ది వెంకయ్య, నల్లబెల్లి గోపయ్య,తారాచంద్,వీరభద్రం,శంకర్,నాని,రావుల రామకృష్ణ పాల్గొన్నారు

# ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు



గూడూరు అక్టోబర్ 31 మేజర్ న్యూస్( సూర్య ): శుక్రవారం రోజున ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా గూడూరు మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ వర్ధంతి సందర్భంగా ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టె వెంకన్న,జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు నాయక్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ మధు,పట్టణ అధ్యక్షుడు రసమల్ల యాకయ్య,జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి రసూల్,జిల్లా సహాయ కార్యదర్శి అర్రెం వీరస్వామి,మండల %బాజ% సెల్ అధ్యక్షులు ముత్యం లక్ష్మీ నారాయణ,మండల సీనియర్ నాయకులు పూజారి శంకర్,సూర గంగయ్య,మాదాసు రమేష్,సమ్మెట శ్రీను,భీమగాని శ్రీనివాస్,పేరాల సురేందర్,తంగెళ్లపల్లి సునీల్,పట్టణ యూత్ అధ్యక్షులు వల్లెపు నాగరాజు,రసమల్ల రాములు,తంగెళ్లపల్లి కృష్ణ,సాజహాన్,దోమ ఉపేందర్,పత్తెం వెంకన్న,చాంద్ పాషా,కత్తి అశోక్,బత్తుల వెంకన్న,అమరాజు సాంబయ్య,కొట్టెం ముఖర్జీ,వెంకన్న పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన అంబేద్కర్ జ్యోతిబాపూలే సిద్ధాంతాలను తీసుకెళ్దాం

- అశోద భాస్కర్
- మూడుజిల్లాల ఇన్చార్జిగా అశోద భాస్కర్



నెల్లికుదురు అక్టోబర్31 మేజర్ న్యూస్(సూర్య) గ్రామ గ్రామాన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,జ్యోతి బాపూలే ఆశయ సిద్ధాంతాలను పెంపొందించడంలో కృషి చేయాలని జాతీయ మాల మహానాడు నాయకులు అశోద భాస్కర్ అన్నారు.జాతీయ మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ సూచనల మేరకునల్లగొండ ఖమ్మం సూర్యాపేట జిల్లాలకు ఇన్చార్జిగా నెల్లికుదురుకు చెందిన జాతీయ మాల మహానాడు నాయకుడు అశోధా భాస్కర్‌ని రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ నియమించారు. అనంతరం వారు మాట్లాడుతూసంఘం బలోపేతానికి అంబేద్కర్ జ్యోతిబా పూలే ఆశయాలను చురుకుగా ప్రజలలోకి తీసుకెళ్లి, కొత్త బాధ్యతలతో జాతీయ మాల మహానాడు కార్యకలాపాలు మరింత బలపడతాయని అన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



## - ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్

కేసముద్రం,అక్టోబర్ 31: రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. కేసముద్రం వ్యవసాయ మార్కెట్ లో భారతీయ పత్తి సంస్థ (సీసీఐ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని, వరిధాన్యం ఆరబెట్టు యంత్రాన్ని (ప్యాడి డ్రయ్యర్) ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పత్తి తేమ శాతం 8 నుండి 12 వరకు మాత్రమే ఉండాలని, నాణ్యత ప్రమాణాలు పాటించి, నాణ్యమైన పత్తిని మార్కెట్ కు విక్రయానికి తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పింజరకం పత్తి బిబిమోడ్ క్వింటాలుకు రూ. 8110, పింజరకం బిబిఎస్పీఎల్ రూ.8060, పింజరకం ఎంఈసీహెచ్ రూ.8010 పొందాలని రైతులకు సూచించారు. నేరుగా నగదు చెల్లింపు కోసం రైతులు తమ బ్యాంకు ఖాతా ఆధార్ తో లింక్ అయి ఉండాలని ఎమ్మెల్యే తెలిపారు. రైతులు తమ పత్తి పంటను దళారులకు విక్రయించి మోసపోవద్దని సీసీఐకి విక్రయించి మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే సూచించారు.

ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ ఆవరణలో నిర్వహించిన భారత ప్రధాని దివంగత ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలకు ఎమ్మెల్యే మురళి నాయక్ హాజరై మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి తో కలిసి ఇందిరా గాంధీ చిత్రపటాని కి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదరిక నిర్మూలన ,సామాజిక సమానత్వం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయురాలు ఇందిరాగాంధీ అని అన్నారు.ఆయా కార్యక్రమాలలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్స్ చిదురాల వసంతరావు, వోలం రమేష్ మహమ్మద్ అయూబ్ ఖాన్,సంకేపల్లి నారాయణ రెడ్డి, చింతకుంట్ల యాదగిరి, సింగిల్ విండో వైస్ ఛైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరావు, రోడ్డు ట్రాన్స్పోర్ట్ అథారిటీ జిల్లా సభ్యులు రావుల మురళి, టీపీసీసీ మాజీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, సీనియర్ నాయకులు బండారు దయాకర్, తరాల సుధాకర్, కొలిపాక వెంకన్న, రైతు సంఘ ప్రతినిధులు సంకేపల్లి శ్రీనివాసరెడ్డి, పోలేపల్లి చెన్నారెడ్డి, వెంకటరామ నరసయ్య, బట్టు నాగేశ్వరావు, మండల తహసీల్దార్ వివేక్ మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న, ఎంపీడీఓ క్రాంతి,మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వర రావు, కాటన్ పర్చేసింగ్ ఆఫీసర్ సింహాద్రి నాయుడు, మూల భూలోక్ రెడ్డి, ధరావత్ బాలు నాయక్, నరేటి కొమురయ్య, కొయ్యాడ అశోక్, మార్కెట్ సిబ్బంది,స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, వ్యాపారస్తులు, రైతు సంఘ ప్రతినిధులు,కార్మిక సంఘ ప్రతినిధులు, రైతులు దడవాయిలు పాల్గొన్నారు.





# ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన డిప్యూటీ కలెక్టర్





బచ్చన్నపేట అక్టోబర్ 31 మేజర్ న్యూస్ (సూర్య ) : బచ్చన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి డిప్యూటీ కలెక్టర్ తేజస్విని సందర్శించారు ఇందులో భాగంగా వార్డులను పరిశీలించారు అలాగే వ్యాక్సిన్ స్టోర్ ఫార్మసీ స్టోర్ ల్యాబ్ రికార్డులను కూడా వెరిఫై చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్యం అందించాలని సూచించారు, ఈకార్యక్రమంలో,డిప్యూటీ డి ఎంహెూ డాక్టర్ శ్రీదేవి, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీ తేజ, సిఎస్సి సూపరిండెనేట్ డాక్టర్ శ్రీనివాస్, మండల వైద్య అధికారి,డాక్టర్ సృజన, డాక్టర్ దీప్తి,డాక్టర్ అరుణ, డాక్టర్ ఉమా, డాక్టర్ ఆదిలక్ష్మి,డాక్టర్ ప్రసన్నకృష్ణ, డాక్టర్ సిద్ధి సుదర్శన్ రెడ్డి,హెడ్నర్స్ లక్ష్మి,అనిత, ఫార్మసిస్ట్ శ్రీనివాస్, సుకన్య పాల్గొన్నారు.

# ఐక్యతను చాటేందుకు "రన్ ఫర్ యూనిటీ"





దేవరుప్పుల అక్టోబర్ 31 మేజర్ న్యూస్ (సూర్య): దేశ, సమైక్యత, సమగ్రతల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైన ఉందని దేవరుప్పుల ఎస్ఐ సృజన్ కుమార్ అన్నారు. జాతీయ ఐక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల జాతీయ సేవా పథకం వింగ్ విద్యార్థులచే "2కే రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని ఐక్యత దినోత్సవంగా నిర్వహించుకుంటామని, దేశానికి దిశ, నిర్దేశం చేసిన ఆయన చిరస్మరణీయుడని అన్నారు. అనంతరం"రన్ ఫర్ యూనిటీ" ప్రారంభించారు. దీనిలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతంగా పూర్తి చేశారు. అనంతరం దేశం కోసం మనం నిర్వర్తించాల్సిన బాధ్యతను తెలియజేస్తూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# అమరవీరుల సంస్మరణ సభలను గ్రామ గ్రామాన విస్తృతంగా జరపండి

**- నవంబర్ 07న కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక బహిరంగ సభ**

**- నవంబర్ 09న గొగ్గేళ్ళ లక్ష్మన్న ల స్మారక బహిరంగ సభలను జయప్రదం చేయండి**

కొత్తగూడ, అక్టోబర్ 31 (మేజర్ న్యూస్ (సూర్య) : భూమి భుక్తి విముక్తి కోసం దేశ విముక్తి కోసం జరిగిన గోదావరిలోయసాయుధ ప్రతిఘటన పోరాటంలో అమరులైన వీరులను స్మరిస్తూనేటి నుండి (నవంబర్ 01 నుండి 09 వరకు) జరుగు అమరవీరుల స్మారక బహిరంగ సభలను జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక సిపిఐ ఎమ్మెల్ న్యూ డెమోక్రసీ కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా బూర్కా బుచ్చి రాములు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడ మండల కార్యదర్శి మాట్లాడుతూ గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో పేద ప్రజల కోసం ప్రతిఘటన సాయుధ పోరాటాన్ని నిర్మించి ప్రజలకు పోడు భూములను పంచి పెట్టి, ఆదివాసి గిరిజన పేద పొడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలబడి అనేక నిర్బంధాలను ఎదుర్కొని ప్రజల కోసం అసమాన త్యాగాలు చేసి ప్రాణాల ర్పించిన అమరవీరుల ఆశయాలకు పునరాంకితం అవుతూ (నవంబర్ 01 నుండి 09) వరకు జరుగు అమరవీరుల సంస్మరణ సభలను గ్రామ గ్రామాన విస్తృతంగా నిర్వహించాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా, నవంబర్ 07న పాకాల కొత్తగూడం మండల కేంద్రంలో జరుగు కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక బహిరంగ సభ, మరియు నవంబర్ 09న కోమట్ల గూడెంలో జరుగు కామ్రేడ్ గొగ్గేళ్ళ లక్ష్మన్న స్మారక బహిరంగ సభలను ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఉద్యమ శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.ఈ యొక్క కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు పుల్లన్న, శ్రీశైలం, సోమన్న, వెంకన్న, రాయుడు, సారన్న, జోగ వెంకటయ్య, వీరారెడ్డి, పాల్గొన్నారు.



# ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా

# ఘన నివాళి అర్పించిన నాయకులు



కాజీపేట అక్టోబర్ 31 మేజర్ న్యూస్ (సూర్య) హన్మకొండ జిల్లా కాజీపేట మండలం బాపూజీ నగర్ సెంటర్లో ఇందిరాగాంధీ 42వ వర్ధంతి సందర్భంగా రాణీ రుద్రమదేవి యువజన సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం కాజీపేట మండల ప్రింటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గబ్బెట ఎల్లేష్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాణి రుద్రమదేవి యువజన సంఘం గౌరవ అధ్యక్షులు పసునూరి దయాకర్ హాజరై ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పసునూరి మనోహర్ మాట్లాడుతూ ఇందిరాగాంధీ దేశ తొలి మహిళ ప్రధానిగా, భారతదేశానికి 20 సూత్రాల పథకం తీసుకొచ్చి, బడుగు బలహీన వర్గాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ, పేదలకు భూములు పంపిణీ చేయడం, ఇందిరమ్మ ఇల్లు కట్టించడం, ప్రతి పేదవాడికి బ్యాంకుతో అనుసంధానం చేసిన మహనీయురాలు. రాజా భరణాలు రద్దుచేసి బ్యాంకులను జాతీయం చేసిన మహనీయురాలు ఇందిరాగాంధీ భారత్ పాకిస్తాన్ యుద్ధంలో పాకిస్తాన్ ని ఓడించి ప్రపంచ దేశాలలోని గుర్తింపు తీసుకొచ్చిన మహనీయురాలు ఇందిరాగాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ అజ్గర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇప్ప శ్రీకాంత్, డివిజన్ యూత్ అధ్యక్షులు కాలేశ్వరం వంశీనాథ్, రాణి రుద్రమదేవి యువజన సంఘం అధ్యక్షులు బాదావత్ రాము, ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ్మిడి మానస-మధు, తిరుపతి, శ్రీనివాస్, ఎర్ర శ్రీనివాస్, నాగ మహేష్, కేశబోయిన రాము, మైనారిటీ ప్రధాన కార్యదర్శి బిలాల్, గౌడెల్లి ప్రభాకర్, నాగరాజు, రుద్రమదేవి సంఘం మహిళా సభ్యులు పాల్గొని భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.

# రాజన్న.. సరిలేరు నీకెవ్వరు

- ఎక్కడ ఉన్నా నువ్వు సల్లంగా ఉండాలే
- మొంథా తుఫాన్‌తో ఆగం ఆగం అయిన ఎన్నో నియోజకవర్గాలు
- ఈ తుఫాన్‌తో కొట్టొచ్చినట్టు కనిపిస్తున్న హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి
- మండలం నుండి ఎటు వెళ్ళాలి అన్న ప్రయాణికులకు సులువే

కమలాపూర్ అక్టోబర్ 30 మేజర్ న్యూస్ సూర్య : మొంథా తుఫాన్ తో రాష్ట్రం ఒక్కసారిగా ఉక్కిరిబిక్కిరి అయింది. మంగళవారం రాత్రి నుండి కురిసిన భారీ వర్షాలకు ప్రజలు బయటకు వెళ్ళలేని పరిస్థితి నెలకొంది. పలు చోట్ల వాగులు,కుంటలు ఉప్పొంగి ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్ళలేని పరిస్థితి. గతంలో భారీ వర్షాలు కురుస్తే కమలాపూర్ నుండి పరకాల, హుజురాబాద్, హనుమకొండ కి వెళ్ళాలంటే చెరువులు మత్తడి పడి వాగులు దాటలేని పరిస్థితులు ఉండేవి. ప్రజలు వాగులు దాటలేక అరిగోసా పడేవారు. 2014 లో ఈటల రాజేందర్ మంత్రి అయిన తరువాత మండలంలో చిన్న వాగుతో కూడా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండాలని బ్రిడ్జిల నిర్మాణం చేపట్టారు. ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షాలకు కమలాపూర్ పెద్ద చెరువు ఉప్పొంగిపోతుంది. గురువారం వర్షం తగ్గుముఖం పట్టడంతో చిన్న పిల్లల దగ్గర నుండి పెద్దవారి వరకు చెరువు మత్తడి వద్దకు వెళ్లి ఆసక్తిగా తిలకిస్తూ ఎంజాయ్ చేస్తున్నారు. ఈటల కృషి వలనే ఈ రోజు మేము బ్రిడ్జి పై నుండి చెరువు మత్తడిని చూస్తూ ఆనందిస్తున్నామని పలువురు వారి అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. చిరు వ్యాపారస్తులు మాత్రం సరిలేరు నికెవ్వరు రాజన్న అంటూ సెల్యూట్ చేస్తున్నారు. నువ్వు ఎక్కడ ఉన్నా సల్లంగ ఉండాలే రాజన్న అంటూ మండల ప్రజలు ఆశీర్వదిస్తున్నారు.





## దివంగత భారతరత్నకు నివాళి



కొడకండ్ల,అక్టోబర్ 31 మేజర్ న్యూస్ సూర్య : భారతరత్న, భారత దేశపు దివంగత మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా, కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మార్కెట్ కార్యాలయ ప్రాంగణంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్ర వలబోజు రమేష్ మాట్లాడుతూ, ఇందిరా గాంధీ భారత రాజకీయ చరిత్రలో అజరామరమైన నాయకురాలని, ఆమె నాయకత్వం దేశ అభివృద్ధికి మార్గదర్శకమైందని పేర్కొన్నారు. రైతు సంక్షేమం, పేదలకు గూడు దేశ ఆత్మగౌరవం కోసం ఆమె చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. ఇందిరమ్మ ప్రధానిగా ఉన్న కాలంలో భూసంస్కరణ చేసి పేదవారికి భూ పంపిణీ గృహాలు లేని వారికి గృహాల మంజూరు చేసిందని ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నాగరాజు, యాకుబ్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రాజు మహేష్ పాల్గొన్నారు.

## భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి



దేవరుప్పుల అక్టోబర్ 31 మేజర్ న్యూస్ (సూర్య): పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు భారత ఉక్కు మహిళ, మొదటి ఏకైక మహిళా ప్రధాని, భారత రత్న ఇందిరా గాంధీ వర్ధంతి సందర్బంగా శుక్రవారం దేవరుప్పుల మండల కేంద్రంలోని కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గరీభీ హటావో దేశ్ బచావో అనే నినాదంతో దేశంలోని పేదరికాన్ని పారద్రోలి, భూస్వాముల, పెత్తందారుల దగ్గర వున్న లక్షల ఎకరాల భూములను పేదలకు పంపిణీ చేసిందని, పేదోడికి తెలియని బ్యాంకులను జాతీయం చేసి అందరికి బ్యాంక్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చిందని, అంతే కాకుండా 20 సూత్రాల పథకంతో దేశ రూపురేఖలను మార్చేసిన ఘనత ఇందిరమ్మకే దక్కిందని, పాకిస్థాన్ తో 1971లో జరిగిన యుద్ధంలో భారత దేశ కీర్తి పతాకాన్ని మన సైనికుల వీరత్వాన్ని చాటి చెప్పి యుద్ధంలో గెలిచిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల ఎస్టీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు భూక్యా సజ్జన్ నాయక్, ఇనుముల నాగరాజు, మండల నాయకులు కాసారపు ధర్మారెడ్డి, బోనగిరి యాకస్వామి, మాజీ ఎంపిటిసి మహ్మద్ జాకీర్ హుస్సేన్, ధర్మపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు సంగీ కుమార్, రెడ్డిరాజుల రమేష్,పులి పంపుల సురేష్, చింత నిఖిల్, చింత శేఖర్, ఎల్లబోయిన నాగేష్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి అందజేత



తరిగొప్పుల అక్టోబర్ 31 మేజర్ న్యూస్ సూర్య : జనగామ నియోజకవర్గం తరిగొప్పుల మండల కేంద్రానికి చెందిన ముదిరాజ్ సామాజిక వర్గ కుటుంబానికి చెందిన పుప్పాల. శ్రీకాంత్ అనారోగ్య కారణంగా చికిత్స కై పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చు గా స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ వెంటనే స్పందించి గౌరవ భువనగిరి ఎంపీ చామల. కిరణ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి 60,000 సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు చేయించారు. అట్టి సీఎంఆర్ఎఫ్ చెక్కును బాధిత కుటుంబానికి నాగపురి కిరణ్ కుమార్ శుక్రవారం రోజున అందజేశారు. ఈ సందర్భంగాబాధిత కుటుంబసభ్యులు మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ ని మంజూరు చేయించిన ఎంపీ చామల. కిరణ్ కుమార్ రెడ్డి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు అలాగే నాగపురి కిరణ్ గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అర్జుల. సుధాకర్ రెడ్డి, థామస్, మైకల్ తదితరులు పాల్గొన్నారు

# వరద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే



కేసముద్రం,అక్టోబర్ 31: మొంథా తుఫాను ప్రభావంతో కేసముద్రం మండలం, అర్పనపల్లి గ్రామ శివారు వట్టివాగు పరిసర ప్రాంతంలో నివాసముంటున్న పలువురి ఇండ్లు వరద నీటిలో మునిగిపోగా శుక్రవారం ఎమ్మెల్యే మురళి నాయక్ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, అధికారులతో కలిసి బాదిత కుటుంబాలను పరామర్శించి బియ్యం పంపిణీ చేశారు. అదేవిధంగా ఎమ్మెల్యే మురళి నాయక్ వట్టి వాగును సైతం పరిశీలించారు పరిస్థితిని సమీక్షించా రు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల భద్రత కోసం తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వట్టి వాగు పొంగిపొర్లుతున్నందున ప్రవాహ ఉధృతి తగ్గేంతవరకు ప్రజలు, వాహనాలు వెళ్లకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. తుఫాన్ ప్రభావంతో మౌలిక సదుపాయాలు దెబ్బతిన్న గ్రామాలలో వెంటనే పునరుద్ధరించాలని సంబంధిత అధికారులు ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యులు రావుల మురళి, టీపీసీసీ మాజీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, సీనియర్ నాయకులు బండారు దయాకర్, మార్కెట్ డైరెక్టర్ చిదురాల వసంతరావు, మండల తహశీల్దార్ వివేక్, ఎంపీడీవో క్రాంతి,మండల వ్యవసాయ శాఖ అధికారి బి.వెంకన్న తో పాటు పలువురు అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# రైతులెవరూ అధైర్యపడొద్దు

- ప్రజా ప్రభుత్వం రైతులను ఆదుకుంటుంది
- ప్రభుత్వానికి ఇప్పటికే ప్రాథమిక నివేదిక అందజేశాం
- తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన ప్రణవ్ బాబు



కమలాపూర్ అక్టోబర్ 31 మేజర్ న్యూస్ సూర్య : మొంథా తుఫాన్ ద్వారా నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ఇప్పటికే ప్రభుత్వానికి ప్రాథమిక అంచనా పంపించామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు అన్నారు. శుక్రవారం కమలాపూర్ మండల పరిధిలోని కమలాపూర్ అంబాల, బత్తివానిపల్లి, ఉప్పల్ దేశరాజ్ పల్లి,కన్నూరు గ్రామాలలో పంట నష్టం జరిగిన ప్రాంతాలను,రోడ్లను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. కోతకు వచ్చిన సమయంలో ఇలా జరగడం బాధాకరమని,ఇప్పటికే ఐకెపి సెంటర్లలో ధాన్యం కొనుగోలు ప్రారంభించామని,ప్రభుత్వం రైతులపట్ల చిత్తశుద్ధితో ఉందని అన్నారు. శుక్రవారం వరంగల్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి హుజూరాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా నష్టపోయిన ప్రాంతాలను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించాలని కోరామని పూర్తిస్థాయి నివేదిక ఆధారంగా మొంథా తుఫాన్ నష్టంపై ప్రభుత్వానికి పూర్తి స్థాయి నివేదిక అందజేస్తామని అన్నారు. పలువురు రైతులు ప్రణవ్ బాబు ను చూడగానే కన్నీరు పెట్టుకోగా అండగా ఉంటామని అధైర్యపడవద్దు అని భరోసాను అందించారు.

అధికారులతో ఫోన్ లో మాట్లాడిన ప్రణవ్ తుఫాన్ నష్టంపై అంచనా వేసి యుద్ధ ప్రాతిపదికన తెగిన కల్వర్టులు,రోడ్డులను మరమ్మతు చేపట్టాలని మిల్లర్లు సకాలంలో రైతుల ధాన్యం కొనుగోలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులను మిల్లర్లు ఇబ్బంది పెట్టేలా చూస్తే మాత్రం సహించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్, బాలసాని రమేష్, పోడేటి బిక్షపతి, పుల్ల శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.






# ఆర్టీసీ నర్సంపేట డిపోలో విజిలెన్స్ వారోత్సవాలు

## – ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించిన డిపో మేనేజర్






నల్లబెల్లి అక్టోబర్ 31 సూర్య మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో యందు విజిలెన్స్ వారోత్సవాల సందర్భంగా ఉద్యోగులకు అవగాహన కార్యక్రమంలో డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ గారు మాట్లాడుతూ అవకతవకలు జరగకుండా ఆర్టీసీ సిబ్బంది సక్రమంగా విధులు నిర్వర్తించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ఆర్టీసీలో తొలిసారిగా విజిలెన్స్ వారోత్సవాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తె లిపారు.ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేపించి అందులో అంద రిని భాగస్వాములు చేయాలనీ కోరారు. అనంతరం ఫైర్ ఆక్సిడెంట్ జరిగినప్పుడు ఏ విదంగా మంటలు ఆర్పివేయాలో సిబ్బందికి డెమో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపో సెక్యూరిటీ హెడ్ వీరారెడ్డి గారు, అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్ గారు, గ్యారేజ్ సిబ్బంది, డిపో సూపరవైజర్ లు, సెక్యూరిటీ విభాగం గోవర్ధన్ డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ ఐకెపి ఏర్పాటు చేయాలి





కాజీపేట అక్టోబర్ 31 మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోని అయినవోలు లో వ్యవసాయ మార్కెట్ , ఐకెపి, ఏర్పాటు చేసి మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు , కేంద్రం ఏర్పాటు చేసి వరి, మొక్కజొన్న పంటలను కొన్ని విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని జి.యం.పి.యస్ గొర్రెల మేకల పెంపక దారుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి నల్లబెట్ట చిన్న రాజు మాట్లాడుతూ “రైతులు ఆరుగాలం చెమటోడ్చి పండించిన పంట చేతికి వచ్చే సమయాన అకాల వర్షాలు, మెంతా తుఫాను వలన తీవ్ర నష్టం జరిగింది. వరి, పత్తి, మొక్కజొన్న, ఇతర పంటలు పెద్ద ఎత్తున నేలకూలిపోయాయి. ఈ పరిస్థితిలో ప్రభుత్వం రైతులను ఆదుకోవడం అత్యవసరం,” అన్నారు. ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించాలి. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వరికి ?500 బోనస్, పత్తికి ?475 బోనస్ వెంటనే చెల్లించాలి. పంట నష్టపోయిన రైతులను గుర్తించి, వ్యవసాయ శాఖ ద్వారా సర్వే చేసి వరికి ఎకరాకు ?40,000, పత్తికి ఎకరాకు ?60,000 నష్టపరిహారం చెల్లించాలి. ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ “రైతును రాజు చేస్తున్నామని చెప్పడం సులభం, కానీ ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు రైతును కాపాడడం నిజమైన ప్రభుత్వ ధర్మం. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వెంటనే నిధులు కేటాయించి నష్టపరిహారం అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# రైతు బతుకులను ఆగం చేసిన అకాల వర్షాలు

- నేలరాలిన పత్తి వరి పంటలు
- మిర్చి పంటలకు సైతం తెగుళ్ల నష్టాలు
- ప్రకటనలకే పరిమితమై ఉద్యమాలు చేయని రైతు సంఘాల నేతలు
- పట్టిచ్చుకోని రాజకీయ పార్టీల రైతు విభాగాలు



నడికూడ అక్టోబర్ 31 మేజర్ న్యూస్ సూర్య : నడికుడ మండలం తో పాటు పరకాల ప్రాంతంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు రైతుల బతుకులు ఆగం చేశాయి. కోత దశకు వచ్చిన వరి పంట సిద్ధంగా ఉన్న పత్తి పంట మిర్చి తోటలు అకాల వర్షాల మూలంగా తీవ్రస్థాయిలో నష్టాలను చూపాయి. ఈ ఖరీఫ్ సీజన్ నుండి రైతులకు కష్టాలు తప్పడం లేదు. ఒకప్పుడు రైతు రాజు అనే పరిస్థితి నుండి రైతు దివాలా తీసే వరకు పరిస్థితులు వచ్చాయి. పంట పెట్టుబడులు విపరీతంగా పెరగడం రైతుల అవసరాల కోసం బ్యాంకులు ఉన్నాయని ప్రచారం జరిగినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ సక్రమంగా కాకపోవడంతో రైతులకు బ్యాంకులు తిరిగి రుణాలు ఇచ్చేందుకు మొండి చేయి చూపాయి. రైతులకు తాను తీసుకున్న రుణమాఫీ కాకపోవడం వరుస పంట నష్టాల మూలంగా తీసుకున్న రుణం వడ్డీతో సహా చెల్లించేందుకు రైతులు ముందుకు రాకపోవడంతో వ్యవసాయ రుణాలు తిరిగి రెన్యువల కాలేదు. దాంతో ఇతర బ్యాంకులో సైతం రైతులకు వ్యవసాయ రుణాలు అందలేదు. పంటలను కాపాడుకునేందుకు రైతులు తమ భార్య పిల్లల మీద ఉన్నటువంటి పుస్తెలతాడు బంగారు ఆభరణాలను సమీపంలోని ప్రైవేట్ బ్యాంకులు మణిపురం ముత్తూట్ లాంటి ప్రైవేట్ ఫైనాన్స్ ల వద్ద అధిక వడ్డీలకు బంగారాన్ని కులబెట్టి పంటలను సాగు చేశారు. యూరియా కొరతను సైతం అధిగమించి వేలు కొలది డబ్బులు ఖర్చు చేసి బ్లాక్లో యూరియా కొనుగోలు చేసి పంటలను కాపాడుకున్న రైతులకు గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న వర్షాలు కోలుకోని విధంగా దెబ్బతీశాయి. లక్షల్లో పెట్టుబడి పెట్టిన రైతులకు అకాల వర్షాలు నిండా ముంచాయి చేతికి వచ్చిన పంట ఇంటికి రాని పరిస్థితి రైతులలో ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులు తమను ప్రభుత్వం ఆదుకుంటుందో లేదో అని సంశయంతో ఎదురుచూస్తున్నారు. ఒకవైపు పెట్టుబడికి తీసుకొచ్చిన డబ్బులు వడ్డీలు పెరగడం తిరిగి చెల్లించే మార్గం రాకపోవడంతో రైతాంగం ఆందోళన చెందుతున్నారు. గతంలో వర్షాల మూలంగా రైతాంగం తీవ్రస్థాయిలో నష్టాలు చూసినప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వం నుండి రైతులకు ఎలాంటి ఆర్థిక సహాయం గతంలో అందలేదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పంట నష్టం లక్షల్లో జరిగిన పరిహారం మాత్రం వేళలో కూడా వచ్చే పరిస్థితి కానరావడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విపరీతంగా పంట నష్టం జరిగినప్పటికీ అధికారులు కానీ ప్రజా పాలకులు గాని ఎవరు గ్రామస్థాయిలోకి వచ్చి వ్యవసాయ క్షేత్రాలను చూడకపోవడం ప్రభుత్వ మాత్రం నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ప్రకటనలు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నట్లు ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. గతంలో పరకాల ప్రాంతంలో రైతు సంఘాలు బలంగా ఉండేవి. రైతులకు ఎలాంటి సమస్య పంటలు దెబ్బ తినడం జరిగినప్పటికీ రైతు సంఘాల నేతలు గ్రామస్థాయిలో పంటలను పరిశీలించి అధికారులకు ప్రజాప్రతినిధులకు సమస్య తీవ్రతను తీసుకొని పోవడం అవసరమైతే రైతులతో కలిసి స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం ఆందోళన కార్యక్రమాలు నిర్వహించేవారు. రైతు సంఘాల నేతలుగా చాలామంది అవుతున్న నాయకులు కేవలం పత్రిక ప్రకటనలకు ఏదో ఒక రాజకీయ పార్టీ నేతలకు అనుచరులుగా మాత్రమే మారి రైతు సంఘాల నేతలుగా చలామణి అవుతున్నారు. రైతులు నష్టాలు చవిచూసేందుకు గత కొన్ని సంవత్సరాలుగా అలవాటుగా మారింది. ప్రభుత్వం గతంలో ప్రకటించిన పరిహారం సైతం అధికారులు కొందరు తమ చేతివాటం చూపించి పంట నష్టపోయిన రైతులను కాకుండా గ్రామాలలో ప్రజా ప్రతినిధులు అధికార పార్టీ నేతలు చెప్పిన పేర్లను నమోదు చేసి పరిహారం కోసం ప్రభుత్వానికి నివేదికలు అందజేశారని ఆ నివేదికల సైతం అక్రమాలు జరిగాయని గతంలో రైతులు ఆరోపిస్తున్నారు. పరకాల పూర్వం నుండి రైతు ఉద్యమాల ప్రాంతం ఈ ప్రాంతం నుండి ఎందరో రైతు సంఘాల నేతలు ప్రజాప్రతితులుగా ఉన్నత స్థానాలకు ఎదిగారు. అలాంటి పరకాల ప్రాంతంలో రైతు ఉద్యమం నామమాత్రంగా ఉండడం రైతాంగానికి తీవ్ర నష్టాలను చూస్తుందని రైతులు ఆరోపిస్తున్నారు. గతంలో వరంగల్ ఉమ్మడి జిల్లాలు గా ఉన్నప్పుడు పరకాల శాయంపేట మొగుళ్లపల్లి రేగొండ చిట్యాల ప్రాంతాల నుండి పరకాల కేంద్రంగా పెద్ద ఎత్తున రైతు ఉద్యమాలు జరిగేవి. ఆ ఉద్యమాలు రైతులకు నష్టపరిహారం ఇప్పించడం వరంగల్ ఉమ్మడి జిల్లాలోని పరకాల ప్రాంతం ఆదర్శంగా నిలిచేది. జిల్లాల పునర్విభజన కారణంగా మొలపల్లి రేగొండ చిట్యాల శాయంపేట ప్రాంతం భూపాలపల్లి జిల్లాకు వెళ్లడం పరకాల ప్రాంతం హనుమకొండ జిల్లాకు మారడంతో రైతు ఉద్యమం సైతం ఉనికి ప్రమాదంగా మారిందని రాజకీయ పరిశోధకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రైతులకు ధీమాగా రైతు సంఘాలు ఉండేవని పంట నష్టపరిహారం జరిగినట్లయితే రైతు సంఘాల దృష్టికి తీసుకుపోతే సమస్య పరిష్కారమై అధికారుల ద్వారా నష్టపరిహారం అందదని గతంలో రైతు సంఘాలలో పనిచేసిన నేతలు పంచుకుంటున్నారు. పంట నష్టపరిహారం జరిగినప్పుడు ప్రతిపక్షాలు రైతు సంఘాలు ముందుకు వచ్చి గతంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టినట్టుగా ఇప్పుడు ఆందోళన చేపట్టకపోవడంతో పరిస్థితి మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు పంట నష్టాలపై సమగ్ర సర్వే నిర్వహించి నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించాలని పలువురు రైతులు డిమాండ్ చేస్తున్నారు.



# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి





కాజీపేట అక్టోబర్ 31 మేజర్ న్యూస్ (సూర్య) హన్మకొండ జిల్లా కాజీపేట మండలంలోని బాపూజీ నగర్ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి, పాదచర్లకు స్వీట్లు పంపిణీ చేసి, ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసిన మైనార్టీ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ బిలాల్. ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ అస్గర్, హనుమకొండ జిల్లా జనరల్ సెక్రెటరీ ఇప్ప శ్రీకాంత్, తమ్ముడి మధు-మానస, కొమురవెల్లి రమేష్, తిరుపతి, శ్రీను, నీలం భానుచందర్, గబ్బెటి ఎల్లేష్, ఇమ్మడి రవి, కాలేశ్వరం వంశి, వనపర్తి నాగ మహేష్, బానోతు రామ్, కొమురవెల్లి శ్రీనివాస్, పసునూరి మనోహర్, కొంకటి శరత్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సందర్బంగా ఘన నివాళులు

- కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్





బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,అక్టోబర్ 31 : భారత ఉక్కు మహిళ, భారతదేశ మొట్టమొదటి మహిళ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మండలంలోని గంధంపల్లి కొత్తపేట పంచాయతీ పరిధిలో ఇందిరా గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ అభివృద్ధి,ఐక్యత,సామాజిక న్యాయం కోసం జీవితాన్ని అర్పించిన మహానేత ఇందిరా గాంధీ అని,వారు చూపిన మార్గం ఇప్పటికీ దేశ ప్రజలకు ప్రేరణగా నిలుస్తోందని వారి సేవలను స్మరించు కున్నారు.సమాజంలో సమానత్వం,మహిళా సాధికారతకు మార్గదర్శ కురాలిగా భారత ఉక్కు మహిళ,భారతదేశ మొట్టమొదటి మహిళ ప్రధానిగా నిలిచారని,భారత దేశ ప్రజల హక్కుల కోసం చివరి వరకూ పోరాడిన నాయకురాలు ఇందిరమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జూలకంటి సీతారాం రెడ్డి,మాజీ అధ్యక్షులు వడ్లమూడి సురేష్ బాబు,పుల్లూరి బాలరాజు, బాలకృష్ణ,కొల్లిపాక రవి,దానకొండ నాగరాజు,వీరన్న,నెహ్రు పాల్గొన్నారు.

# తహసీల్దార్‌కు ఆత్మీయ సత్కారం

పాలకుర్తి అక్టోబర్31: మేజర్ న్యూస్ (సూర్య) : పాలకుర్తి తహసీల్దార్ మోర నాగేశ్వర చారి రిటైర్మెంట్ సందర్భంగా పాలకుర్తి మండల ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాలకుర్తి తహసీల్దార్ గా రిటైర్మెంట్ అవుతున్న సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం సూపర్డెంట్ రవీందర్ ఆధ్వర్యంలో నాగేశ్వర చారి కి ఘనంగా సన్మానించి మెమొంటో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పంట పొలాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

**- రైతులు పంట సాగు వివరాలు నమోదు చేసుకోవాలి**
**- జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల**



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య అక్టోబర్ 31 : మండలంలోని కొత్తపేట పంచాయతీ పరిధిలో వరి సాగు పంట పొలాలను క్షేత్రస్థాయిలో శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి రైతు తమ సాగు భూములలో ఏ ఏ పంటలను సాగు చేశారో ఆ పంటలను వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద వారి వ్యవసాయ క్లస్టర్ పరిధిలో వ్యవసాయ శాఖ ప్రత్యేక యాప్ ద్వారా అధికారుల వద్ద రైతుల వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. పంట నమోదు వలన రైతుకు ఏ ఇబ్బంది కలగకుండా పంటను విక్రయించేందుకు మార్గం సుగమముగా ఉంటుందని తెలిపారు. తప్పకుండా రైతులు తమ పంట సాగు నమోదు చేసుకోవాలని కోరారు. మండలంలో తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతుల పంట పొలాలు ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వే చేయడం జరుగుతుందని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి రాజు, ఏఈఓలు నాగరాజు,అఖిల్ రైతులు పాల్గొన్నారు.



## నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ లో

# రెండు ప్రధాన ప్రాజెక్టులకు పునాదిరాయి

కాజిపేట అక్టోబర్ 31 మేజర్ న్యూస్ (సూర్య) కాజిపేట మ్డలం లోని (ఏన్.ఐ.టి.డబ్ల్యూ) నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్‌లో అత్యాధునిక ఓపెన్-ఎయిర్ యాంఫిథియేటర్‌కు డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏన్. ఐ. టి వరంగల్ లో అత్యాధునిక ఓపెన్-ఎయిర్ యాంఫిథియేటర్‌కు శంకుస్థాపన చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పి.రతీష్ కుమార్, డీన్ (ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్), ఇతర డీన్‌లు, రిజిస్ట్రార్, డిపార్ట్‌మెంట్ హెడ్‌లు మరియు ఎన్ఐటి వరంగల్ ఎస్టేట్ ఆఫీస్ ఇంజినీరింగ్ వింగ్ మరియు సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ (సిపిడబ్ల్యుడి) అధికారులు పాల్గొన్నారు. (సీ. పి. డబ్ల్యూ. డి) చే అమలు చేయబడే యాంఫీథియేటర్ ప్రాజెక్ట్, ఇన్స్టిట్యూట్ యొక్క సాంస్కృతిక మరియు అవస్థాపన ల్యాండ్‌స్కేప్‌కు మైలురాయి అదనంగా ప్రాతినిధ్యం వహిస్తుంది. ?24.40 కోట్ల అంచనా వ్యయంతో, ప్రాజెక్ట్ 18 నెలల్లో పూర్తి చేయడానికి షెడ్యూల్ చేయబడింది మరియు 2,500 మంది సీటింగ్ కెపాసిటీని కలిగి ఉంటుంది. బహిరంగ ప్రదర్శన వేదికగా కాకుండా, ఈ సౌకర్యం రెండు ఆర్ట్ గ్యాలరీలు మరియు బహుళార్ధసాధక హాల్‌ను కలిగి ఉంటుంది, సాంస్కృతిక ప్రదర్శనలు, విద్యాసంబంధమైన సమావేశాలు మరియు కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్‌లకు బహుముఖ స్థలాలను అందిస్తుంది. సృజనాత్మకత, సహకారం క్యాంపస్ చైతన్యాన్ని పెంపొం దించడానికి రూపొందించబడింది,

కొత్త యాంఫీ థియేటర్ విద్యార్థుల పరస్పర చర్య, కళాత్మక వ్యక్తీకరణ మరియు బహిరంగ ప్రసంగం కోసం ఒక కేంద్ర కేంద్రంగా మారింది. శంకుస్థాపన (ఏన్.ఐ. టి.డబ్ల్యూ) యొక్క మౌలిక సదుపాయాల యొక్క నిరంతర సాధనలో మరియు సంపూర్ణ మరియు సాంస్కృతికంగా సుసంపన్నమైన విద్యా వాతావరణాన్ని పెంపొందించడంలో దాని నిబద్ధతలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఫలహారశాల నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్‌లో కొత్త కెఫెటేరియా కోసం 2025 అక్టోబర్ 31న (ఏన్.ఐ.టి.డబ్ల్యూ) డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి అధికారికంగా శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో డీన్ (ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్) ప్రొఫెసర్ పి.రతీష్ కుమార్, ఇతర డీన్‌లతో పాటు రిజిస్ట్రార్, డిపార్ట్‌మెంట్ హెడ్స్, ఎన్ఐటీ వరంగల్ ఎస్టేట్ ఆఫీస్, సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ (సీపీడబ్ల్యూడీ) అధికారులు పాల్గొన్నారు. ?6.11 కోట్ల అంచనా వ్యయంతో (సీ. పి. డబ్ల్యూ. డి) ద్వారా అమలు చేయడానికి, ప్రాజెక్ట్ 11 నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సదుపాయం 350-సీట్ల డైనింగ్ హాల్ మరియు ఆధునిక వంటగదిని కలిగి ఉంటుంది.

ఇది విద్యార్థులు, సిబ్బంది మరియు సందర్శకులకు సౌకర్యవంతమైన, పరిశుభ్రమైన మరియు సమర్థవంతమైన భోజన వాతావరణాన్ని అందించడానికి రూపొందించబడింది. పూర్తయిన తర్వాత, ఇది క్యాంపస్ ఇంటరాక్షన్ మరియు కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ కోసం శక్తివంతమైన కేంద్రంగా మారుతుంది అని ఏన్.ఐ.టి.డబ్ల్యూ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి అన్నారు.



# నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

**- పంట నష్టం సర్వేలను చేసి, పంట నష్టపరిహారం అందించాలి**
**- తడిసిన పత్తి, మొక్కజొన్న, వరి ధాన్యం తదితర పంటలను మద్దతు ధరలకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలి**
**- సిపిఐ(ఎంఎల్ )న్యూడెమోక్రసీ**
**- అఖిలభారత రైతుకూలీ సంఘం(ఎఐకెఎంఎస్) డిమాండ్**



కొత్తగూడ అక్టోబర్ 31 (మేజర్ న్యూస్ (సూర్య) : ఇటీవల కాలంలో అధికంగా వర్షాలు కురవడం వలన, గత మూడు రోజులుగా మొంథా తుఫాను వలన ఎడతెరపి లేని వర్షాలు కురిసి మండలంలో విపరీతంగా పత్తి, మొక్కజొన్న, మిర్చి, వరి పంటలకు నష్టం జరిగిందని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో కొత్తగూడలో పంట పొలాలను, వరి, మక్కజొన్న ఆరబోసిన ప్రదేశాలను ప్రతినిధి బృందంగా క్షేత్రస్థాయి పరిశీలన చేయడం జరిగింది. కొత్తగూడ గంగారం ఏజెన్సీ ప్రాంతంలో విపరీతమైన వర్షాలు కురవడం వలన అనేక పంటలు ధ్వంసం అయ్యాయన్నారు. పత్తి, మొక్కజొన్న, తడిసి మొక్కలు వస్తున్నాయన్నారు. తీయడానికి సిద్ధంగా ఉన్న పత్తి చేలు కనీసం చేయి పెట్టడానికి వీలు లేకుండా తడిసి మొల్కలు వచ్చి నల్లబారుతుందన్నారు. కాయలు తడిసి మురిగిపోతున్నాయన్నారు. మొక్కజొన్న, మిరప తోటలు, వరి పంట తీవ్రంగా ధ్వంసం అయిందన్నారు. మిరప తోటలు అధిక వర్షాల వలన నీరు నిలిచి నీరుచిచ్చుపడి, ఊటబెట్టి మిరప చెట్లు చచ్చిపోతున్నాయన్నారు. గాలివానకు అనేక గ్రామాలలో పంట నేలమట్టం అయిందన్నారు. ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం, అధికారులు, వ్యవసాయ శాఖ వారు అప్రమత్తమై వెంటనే పంట నష్ట సర్వేలను నిర్వహించాలన్నారు. నష్టపోయిన రైతాంగాన్ని పంట నష్టపరిహారం అందించి ఆదుకోవాలన్నారు. తడిసిన పత్తి, మొక్కజొన్న, వరి ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరలకు కొనుగోలు చేయాలన్నారు. మధ్య దళారీ దోపిడీని అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ, అఖిలభారతరైతుకూలీసంఘం (ఎఐకెఎంఎస్) నాయకులు, పుల్లన్న,బూర్క బుచ్చి రాములు, సోమయ్య, గుగ్గిళ్ళ వెంకన్న, ఈసం సారయ్య, జోగ వెంకటయ్య, సువర్ణపాక నరసయ్య (బాబీ ), వీరారెడ్డి, నాజియా తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుంది

**- ఎమ్మెల్యే మురళి నాయక్**
**- పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే**



నెల్లికుదురు అక్టోబర్ 31 మేజర్ న్యూస్ (సూర్య) మెంథాతుఫాను కారణంగా మండలంలో వాగులు వంకలు చెరువులు నిండితీవ్రమైన పంట నష్టాన్ని మిగిల్చిందని,నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని హనుమాన్ నగర్ తండా (తారాసింగ్ బావి) రాజుల కొత్తపల్లి,నల్లగుట్టతండా,రత్తిరామ్ తండా, నెల్లికుదురు శ్రీరామగిరి ఆకేరు వాగు ప్రభావిత ప్రాంతాలలో నీటమునిగిన పంటపొలాలను, ధ్వంసం అయినా రోడ్లను ఎమ్మెల్యే మురళి నాయక్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుకాలం కష్టపడి పంట చేతికి వచ్చే సమయానికిప్రకృతి వైపరీత్యంగా మెంథాతుఫానుపంట పొలాలను,పత్తి చేలను పూర్తిగా నీటిమట్టం చేసి రైతులను ఆందోళనకు గురి చేసిందనిఅన్నారు.రైతులు బాధ పడవద్దు అని అధైర్య చేయకుండా ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం నష్టపోయిన ప్రతి రైతుల ఆదుకునేలా కృషి చేస్తామనిరైతులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలోబ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్,సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,మండల సీనియర్ నాయకులు ఆకుతోటసతీష్, జెల్లవెంకటేష్,వెన్నం క్రాంతి,మద్ది రాజేష్,ఈసంపల్లి వెంకటేష్,లింగ్య నాయక్, బానోతు రమేష్, దేవేందర్రావు,నాయకులు తదితరులు ఉన్నారు.

# నవంబర్ 3న చలో ఏటూరు నాగారం

# మహా ధర్నాను విజయవంతం చేయండి

**- ఆదివాసీ సంక్షేమ పరిషత్ మహబూబాబాద్ జిల్లా కోశాధికారి పూనె జనార్దన్**



గూడూరు అక్టోబర్ 31 మేజర్ న్యూస్ (సూర్య): నవంబర్ 3న చలో ఏటూర్ నాగారం ఐటీడీఏ ముట్టడి మహా ధర్నాను విజయవంతం చేయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ మహబూబాబాద్ జిల్లా కోశాధికారి పూనెం జనార్ధన్ అన్నారు శుక్రవారం రోజున కొల్లాపూరం గ్రామములో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా కోశాధికారి పూనెం జనార్ధన్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రాజకీయ పార్టీలు ఎటువంటి నోటిఫికేషన్ లేకుండా ప్రజాభిప్రాయం లేకుండా టి ఏ సి తీర్మానం 342 (1)(2) కి విరుద్ధంగా ఎస్టీ జాబితాలోకి వచ్చినటువంటి లంబాడలను ఎస్టీ రిజర్వేషన్ తెలంగాణ ప్రాంతంలో నిలుపుదల చేయాలని లంబాడాలను ఎస్టి జాబితా నుండి తొలగించాలని ఆదివాసుల ఆధ్వర్యంలో జరిగే ఈ మహా ధర్నాకు ఆదివాసి ముద్దుబిడ్డలు కలిలి వచ్చి మన రిజర్వేషన్ కాపాడు కుందామని ఆదివాసి గుడాలు నుంచి ఐటిడి ముట్టడికి అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన అన్నారు,ఈ సమావేశంలో దొర పటేళ్లు కారం లక్ష్మయ్య, వాసం భద్రయ్య, వాసం వెంకన్న, పాయం అశోక్, బిక్షపతి, రమేష్, పాల్గొన్నారు.

## సామ్ మామ్ పిల్లలను గుర్తించాలి

**- ఐసిడిఎస్ సిడిపిఓ ఎల్లమ్మ**





దంతాలపల్లి అక్టోబర్31 మేజర్ న్యూస్ (సూర్య): అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారుల ఎత్తు బరువు చూసి వారి ఆరోగ్య వారి ఆరోగ్య స్థితిని అంచనా వేసి సామ్ మామ్ పిల్లల నివేదికను అందజేయాలని ఐసిడిఎస్ సిడిపిఓ ఎల్లమ్మ సూచించారు.శుక్రవారం మండలంలోని వేములపల్లి పంతులు తండాలో అంగన్వాడి సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ బలహీన పిల్లలను గుర్తించి అంగన్వాడి కేంద్రాల్లో పోస్టికాహారం అందించాలన్నారు. పిల్లల ఆరోగ్య పరిస్థితి మెరుగుపరిచి రోజువారి వివరాలను పోషణ్ ట్రాకర్ లో నమోదు చేయాలని తెలిపారు.పిల్లలు, బాలింతలు,గర్భిణులకు సేవలందించాలని, పౌష్టికాహారం అందేలా నిత్యం పర్యవేక్షించాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ కవిత, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి

**- కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా**

**- పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లాధర్మా రెడ్డి**







ఆత్మకూరు అక్టోబర్ 31, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామంలో ఇటీవలే మృతిచెందిన కొనకటి చందర్ రావు,సామల లక్ష్మి కుటుంబాలను శుక్రవారం రోజున పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం వారి మృతికిగల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు.మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమార స్వామి ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంతాల కేశవరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ జాకీర్ ఆలీ ,మండల బిఆర్ఎస్ నాయకులు చావు రే రాజేశ్వరరావు, బొల్లె బోయిన రవి యాదవ్, అధిక సంఖ్యలో బి ఆర్ ఎస్ కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## పంట నష్టం జరిగిన రైతులకు నష్టపరిహారం అందించాలి

**- తహసీల్దార్ కు వినతి పత్రం అందజేసిన బీఆర్ఎస్ శ్రేణులు**



దేవరుప్పుల అక్టోబర్ 31 మేజర్ న్యూస్ (సూర్య) : దేవరుప్పుల మండల వ్యాప్తంగా ఇటీవల విరుచుకుపడ్డ మోంథా తుఫాన్ ప్రభావంతో మండలంలో దెబ్బతిన్న పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పంటలు నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం దేవరుప్పుల తహసీల్దార్ ఆడెపు అండాలు కు వినతి పత్రం అందజేశారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ మాట్లాడుతూ.. మండలంలోని భారీ వర్షాల వల్ల తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని, ఎకరాకు వరి పంటకు రూ.50 వేలు పత్తి పంటకు రూ.75 వేలు నష్టపరిహారం అందించాలన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ సాధ్యం కానీ హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి పిఎసిఎస్ డైరెక్టర్ కొత్త జలంధర్ రెడ్డి మండల అధికార ప్రతినిధి సుడిగేల హనుమంతు నాయకులు జేరిపోతుల సాయిలు జోగు సోమనర్సయ్య తీగల సత్తయ్య చింత యాదగిరి భాషిపాక అబ్బయ్య గండిపల్లి యాకయ్య మలిపెద్ది శ్రీనివాస్ రెడ్డి లొడంగి వెంకటేశ్వర్లు మేడ విద్యాసాగర్ రెడ్డిరాజుల అబ్బసాయిలు బానోత్ రాజన్న నాయక్ కత్తుల సుధాకర్ అజ్మీర రమేష్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నాప్,అత్యాచారం కేసులో నేరస్తునికి 25 సంవత్సరాల జైలు శిక్ష

**- రూ.30 వేల జరిమాన..**

కేసముద్రం,అక్టోబర్ 31: కల్వల గ్రామ శివారు వెంకట్రాం తండ కు చెందిన భూక్యా శ్రీను అనే వ్యక్తి పై 2018 సంవత్సరంలో బాదితురాలి తల్లి చేసిన ఫిర్యాదు మేరకు కేసముద్రం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు కాగా సాక్ష్యాధారాలు పరిశీలించి, సాక్షులను విచారించిన తర్వాత శుక్రవారం జిల్లా ఫోక్సో ఫాస్ట్ ట్రాక్ కోర్టు న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ నిందితునికి 25 సంవత్సరాలు జైలు శిక్ష,రూ.30 వేల జరిమాన విధించినట్లు శుక్రవారం ఎస్ఐ క్రాంతి కిరణ్ తెలిపారు. కాగా ఈ కేసును దర్యాప్తు చేసిన మహబూబాబాద్ డీఎస్పీ ఎ.నరేష్ ,పబ్లిక్ ప్రాసిక్యుటర్లు గణేష్, ఆనంద్,కె.వెంకటయ్య ను కోర్ట్ లైసనింగ్ ఆఫీసర్ ఎన్. జీనత్ ఎస్ ఐ,కోర్టు హెడ్ కానిస్టేబుల్ టి. దేవానాయక్ ను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకన్ అభినందించారు.

## పాలకుర్తి ఎంపీడీఓని మర్యాద పూర్వకంగ కలిసిన బిఆర్‌యస్ నాయకులు



పాలకుర్తి అక్టోబర్ 31 మేజర్ న్యూస్ (సూర్య) : పాలకుర్తి మండల నూతన ఎంపీడీవో గా ఇటీవల నూతన పదవి బాధ్యత స్వీకరించిన వేదవతి ని పాలకుర్తి మండల బి ఆర్ యస్ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి ల ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో పాలకుర్తి సొసైటీ వైస్ చైర్మన్ కారుపోతుల వేణు,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య,పాలకుర్తి పట్టణ %దీ=చా% పార్టీ అధ్యక్షుడు కడుదుల కరుణాకర్ రెడ్డి,వల్మిడి మాజీ సర్పంచ్ కత్తి సైదులు, పార్టీ నాయకులు వీరమనేని సోమేశ్వర్ రావు, ముత్తోజు రాము,బేరెల్లి రవి వర్మ,కోల నారాయణ, కందుకూరి రాజేంద్ర చారి,కమ్మగాని వెంకన్న,ఎడవెల్లి రమేష్,ఎండీ రాజ్ మహమ్మద్, ఉప్పల సాయి తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాస ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



పాలకుర్తి అక్టోబర్ 31 మేజర్ న్యూస్ (సూర్య) : శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈనెల 05 న బుధవారం నిర్వహించు కార్తీక పౌర్ణమి, గిరిప్రదక్షిణ, లక్ష దీపోత్సవం అఖండ జ్యోతి దర్శనం కార్తీక మాస ఉత్సవాల వాల్ పోస్టర్ ను ఎమ్మెల్యే యశస్వి రెడ్డి శుక్రవారం సాయంత్రం హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు ,సూపర్డెంట్ వెంకటయ్య, ఆలయ అర్చకులు డివిఆర్ శర్మ,రమేష్, ఓం ప్రకాష్ పాల్గొన్నారు.

# గత నాలుగు రోజులుగా కారు చీకట్లో మగ్గిపోయిన గువ్వల గుట్ట

### – చంటిపిల్లలతో తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నామంటున్న బాలింతలు




నెల్లికుదురు అక్టోబర్ 31 మేజర్ న్యూస్(సూర్య) ఇటీవలవర్ష బీభత్సాన్ని సృష్టించిన తుఫాను కారణంగాకరెంటు లేక చంటి పిల్లలతో తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నామనిబాలింతలు వాపోతున్నారు. శుక్రవారం మండలంలోని ఎర్రబెల్లి గూడెం శివారు గువ్వలగుట్ట తండాలోని గ్రామస్తులు మాట్లాడుతూ తుఫాను కారణంగా వరద ఉధృతి పెరిగినిరు తండా చుట్టూ ముట్టడంతోకరెంటు పోల్లుకూలి గత నాలుగు రోజులుగాకరెంటు లేకుండా పోయిందని అన్నారు.నాలుగు రోజులుగా ఇబ్బందిపడుతున్నఏ నాయకుడు,ఏ అధికారి పట్టించుకోలేదని అన్నారు. చంటిపిల్లలతోబయటకుపోలేకఇంట్లో ఉందామంటే ఇండ్లలోకి నీళ్లు చేరి తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నామని అన్నారు.కరెంటు ఏఈ సింధుని వివరణ కోరగా తండా చుట్టూ నీరు ఉండడంతో రాకపోకలకు ఇబ్బంది ఏర్పడి,వెళ్లడం కుదరలేదనిఅన్నారు.వరద తాకిడి ఈరోజు తగ్గుముఖం పట్టిందని,మా సిబ్బంది కరెంటుమరమ్మతులు చేపట్టడానికివెళ్లారని అన్నారు. తండావాసులుబాదావత్ రంగమ్మ, కాంతమ్మ, లచ్చమ్మ,కళ్యాణి,జ్యోతి,అనిత, సత్యమ్మ,కవిత, బాదావత్ శ్రీను, వెంకన్న, భూక్యవెంకన్న, రవి కరెంటు మరమ్మత్తులు త్వరగా చేపట్టాలని కోరారు. తండాకి కరెంటు వచ్చేలా చర్యలు తీసుకుంటా.. మాజీ సర్పంచ్ బండారి మల్లయ్య గువ్వలగుట్ట ప్రజలను కష్టాలను చూసి తండా వాసులను పరామర్శించి ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ దృష్టికి తీసుకువెళ్లి తండ అభివృద్ధికి తోడ్పడే విధంగా చర్యలు తీసుకుంటామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుమాజీ సర్పంచ్ బండారి మల్లయ్య అన్నారు.

## ఇందిరాగాంధీకి ఘనమైన నివాళి



ఆత్మకూరు అక్టోబర్ 31, మేజర్ న్యూస్ (సూర్య): భారత ఉక్కు మహిళ ,తొలి మహిళా ప్రధానమంత్రి ,భారతరత్న ,స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగాలి ఆత్మకూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు బయ్యు కుమారస్వామి. మండల వర్కింగ్ అధ్యక్షులు పరికీరాల వాసు. బరుపట్ల కిరీటి. మండల కిసాన్ సెల్ అధ్యక్షులు రేవూరి జయపాల్ రెడ్డి. మాజీ ప్యాక్స్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్. గ్రామ ప్రధాన కార్యదర్శి అలువాల రవి. మండల కార్యదర్శులు మంతుర్తి రవి. వడ్డేపల్లి ప్రసాద్ .ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎర్ర శివారెడ్డి ఓబిసి కోఆర్డినేటర్ చిమ్మని దేవరాజు. సీనియర్ నాయకులు ఉప్పుల సుదర్శన్. సంగేమహేందర్. జన్ను సాంబయ్య. మానగాని తిరుపతి.సంగె రాజు, కోలరంపాల్. గంగినేని సతీష్. ఇంద్రారెడ్డి. ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుపాన్ ప్రభావిత రైతులను ఆదుకోవాలి



భీమదేవరపల్లి, అక్టోబర్ 31(మేజర్ న్యూస్ సూర్య): మొంథా తుపాన్ ప్రభావంతో తీవ్ర నష్టాలు చవిచూస్తున్న రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మండల సురేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. తుపాన్ కారణంగా భీమదేవరపల్లి మండలంలో సుమారు 6640 ఎకరాల్లో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరాకు కనీసం రూ.50 వేల చొప్పున నష్టపరిహారం అందించాలన్నారు. మండలంలోని రైతులు పూర్తిగా వ్యవసాయం పైనే ఆధారపడి జీవిస్తున్నారన్నారు. గత కొన్ని రోజులుగా కురిసిన వర్షాలు, వరదలతో పంటలు నాశనమయ్యాయని తెలిపారు. తుపాన్ ప్రభావంతో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఘనంగా ఉద్యోగ విరమణ



గూడూరు అక్టోబర్ 31 మేజర్ న్యూస్ (సూర్య ):: గూడూరు మండలం సీతానగరం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఏహెచ్ఎస్ బాయ్స్ పాఠశాలలో మోటూరి రమాదేవి కాశీనాథం దంపతులకు ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ కాశీనాథ్ గత 23 సంవత్సరాలుగా విద్యార్థులకు విద్యాబోధన అందించాడనీ విద్యార్థులతో తోటి ఉపాధ్యాయులతో తన మంచితనం ఓర్పు నేర్పడతానంతో అందరినీ ఆకట్టుకున్నాడని అన్నారు కార్యక్రమంలో వార్డెన్ బాలాజీ, రమేష్ తోటి ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి



లింగాలఘణపూర్ అక్టోబర్ 31 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపురం మండల కేంద్రం లో తాటిపాముల రవీందర్ (38) అనే వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని కళ్లెం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రవీందర్ జీవన ఉపాధి కోసం వెళ్లి హైదరాబాదులోని వినాయక నగర్ లో నివాసం ఉంటున్నాడని, నోము పండుగ కోసం బుధవారం స్వగ్రామానికి వచ్చినట్లు తెలిపారు. గురువారం ఉదయం ఇంట్లో నుంచి వెళ్లాడని, బహిర్భూమి కోసం చెరువు వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి ఉండవచ్చునని తెలిపారు. మృతునికి భార్య మాధవి,కూతుర్లు లహరి, అక్షిత ఉన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు.

## రైతులను దెబ్బతీసిన మొంథా తుఫాన్

### – పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు





దేవరుప్పుల అక్టోబర్ 31 మేజర్ న్యూస్ (సూర్య): మొంథా తుఫాన్ దాటికి రైతులు తీవ్రంగా నష్టపోయారు. చేతికొచ్చే దశలో ఉన్న పంటలను ఊహించని విధంగా దెబ్బతీసింది. మరికొన్ని రోజుల్లో పంట చేతికొస్తుందనే సమయంలో దూసుకొచ్చిన మొంథా తుపాను రైతులను కోలుకోలేని దెబ్బతీసింది. దేవరుప్పుల మండల వ్యాప్తంగా వందల ఎకరాల్లో పత్తి వరి మొక్కజొన్న వేరుశనగ పంటలను ముంచెత్తింది. పైరును నేలకూల్చింది. ప్రధానంగా కోతకు వచ్చిన వారితో పాటు పొట్ట, గింజ గట్టిపడే దశలో ఉన్న వరి నేలవాలింది. పత్తి పంట కొన్నిచోట్ల మొత్తానికే చేతికి అందకుండా పోయింది. మరోవైపు మండల వ్యాప్తంగా చెరువులు, చెక్ డ్యామ్ లు, వాగులు, వంకలు, కుంటలు పొంగిపొర్లుతున్నాయి. మండలంలోని అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతు దరగాని మధు కు చెందిన నాలుగు ఎకరాల పత్తి పంట పూర్తిగా నీట మునిగి చేతికందకుండా పోయింది. అదే గ్రామానికి చెందిన నాగులగాని సోమాజి రెండు ఎకరాల వరి పంట నేలరాలింది. ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతులు కన్నీరు పంటలు నచ్చకపోవడంతో కన్నీరు మున్నీరవుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో నష్టపోయిన పంటలను పరిశీలించి రైతులకు నష్టపరిహారం అందజేయాలని బాధిత రైతులు కోరుతున్నారు.

## తుఫాన్ తో నష్టపోయిన ఆంజనేయులు



జనగామ టౌన్ అక్టోబర్ 31మేజర్ న్యూస్ : జనగామ జిల్లాలో ముంథా తుఫాన్ తో నష్టపోయిన చిటకోడూరు గ్రామానికి చెందిన ఆంజనేయులు కి తన సొంత భూమి రెండు ఎకరాలలో వరి వేశారు .బుధవారం తుఫాన్ తో కురిసిన వర్షానికి గాలికి వరి పంట మొత్తం భూమికి నేలమట్టం అయినది. దీనితో సదరు కుటుంబం దుఃఖముతో బోరుమంటు. పండించిన పంట చేతికి రాలేక పోయినది తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులు ప్రభుత్వం నుండి మాకు తగిన పంట నష్టపరిహారాన్ని ఇప్పించాలని కోరారు.

## కార్మికవర్గ హక్కుల పరిరక్షణకై ఏఐటీయూసీ

# నిరంతర పోరాటం సాగిస్తుంది



### - ఘనంగా ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

దేవరుప్పుల అక్టోబర్ 31 మేజర్ న్యూస్ (సూర్య): కార్మికుల పక్షాన ఉద్యమించి అనేక విజయాలు సాధించామని.. కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామని ఏఐటియుసీ జనగామ జిల్లా రైతు సంఘం నాయకులు బిల్లా తిరుపతి రెడ్డి జీడి ఎల్లయ్య అన్నారు. ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం దేవరుప్పుల మండల కేంద్రంతో పాటు వ్యాప్తంగా గ్రామాలలో ఏఐటీయూసీ జనగామ జిల్లా రైతు సంఘం నాయకులు బిల్లా తిరుపతి రెడ్డి, జీడి ఎల్లయ్య ల ఆధ్వర్యంలో జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31న ఆవిర్భవించిన ఏఐటియుసి నాటికి 106 సంవత్సరాలు పూర్తి చేసుకుందని, ఎన్నో త్యాగాలు ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక 44 చట్టాలను ఇప్పటికీ ఎప్పటికీ కాపాడుకునే ప్రయత్నం కొనసాగుతూనే ఉంటదని, అలాగే ఈ సందర్భంగా కార్మికులు కర్షకులు కార్మికులు రైతులు కవల పిల్లలు లాంటి వారు కాబట్టి ఈ మధ్యన వచ్చినటువంటి తుఫాన్ వలన నష్టపోయినటువంటి రైతులకు మండలంలో ఉన్న ప్రభుత్వ అధికారులు ప్రతి గ్రామ గ్రామాన నష్టపోయిన పంటలను పరిశీలించి పర్యవేక్షించి నష్టపోయిన వరి పత్తి వేరుశనగ మొక్కజొన్న ఇతర పంటలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రైతులకు నష్టపరిహారం అందేలా కృషి చేయాలని వారు కోరారు. మండల వ్యాప్తంగా పాల్గొన్న నాయకులు కార్మికులు హమాలి సంఘం అధ్యక్షులు గోశాల శ్రీనివాస్ ఉప్పల శ్రీనివాస్ పెద్ది భాస్కర్ మైనాల అశోక్ శంకరయ్య భాషిపాక నవీన్ భాషిపాక సోమన్న చింత మహేష్ ఒడపల్లి అంజయ్య గణిపాక ఆగయ్య దండెంపల్లి సోమేశ్వర్ తదితరులు కార్మికుల రైతులు పాల్గొన్నారు.



# రిటైర్డ్ ఉద్యోగుల,ఉపాధ్యాయుల బకాయిలను వెంటనే చెల్లించాలి

- రిటైర్డ్ ఉద్యోగుల డిమాండ్
- ఆమరణ దీక్ష చేస్తాం
- ఇందిరాగాంధీ విగ్రహానికి వినతి పత్రం




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31,మేజర్ న్యూస్ (సూర్య): రిటైర్డ్ ఉద్యోగుల,ఉపాధ్యాయుల బకాయిలను వెంటనే చెల్లించాలని రిటైర్డ్ ఉద్యోగ సంఘం నాయకులు సంకా బద్రినారాయణ, కిషన్ నాయక్, గోవర్ధన్ లు డిమాండ్ చేశారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా బ్లాక్ క్లాత్ ను మూతికి కట్టుకొని మౌన దీక్ష చేసి ఇందిరాగాంధీ విగ్రహానికి వినతి పత్రం ను అందజేశారు. ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం లో పెన్షనర్ల బకాయిలు ఇవ్వక ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. గత మార్చి 24 నుండి నేటి వరకు పెన్షర్ల కు రావాల్సిన జిఎల్ఐ సి,జిపిఎఫ్, కమిటేషన్, గ్రాటివిటీ,లీవ్ ఎన్కాష్మెంట్ డబ్బులు, ఒక్కొక్క ఉపాధ్యాయునికి రూ.40 లక్షల నుండి 50 లక్షలు వరకు రావలసి ఉన్నదన్నారు. ఈఎంఐ కట్టలేకా అనేక మంది ప్రాణాలు వదిలారు. పదవీ విరమణ తర్వాత ఈ ప్రయోజనాలపై వృద్ధాప్య జీవితం ఆధారపడి ఉంటుందన్నారు.ఆర్థిక ప్రయోజనాలు అందకపోవడం వలన అనారోగ్య సమస్యలకు చికిత్స చేయించుకోలేక, పిల్లల పెళ్లిళ్లు, ఇతర ముఖ్యమైన ఇబ్బంది పడుతున్నారన్నారు.గత కొద్దిరోజుల నుండి మంత్రులకు ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇస్తున్న ప్రభుత్వా నికి స్పందన రావట్లేదన్నారు.వెంటనే ప్రభుత్వం మేము దాచుకున్న డబ్బులు మాకు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈ ఉద్యమాన్ని దశలవారీగా దర్నాలు,ఆమరణ దీక్షతో ముందుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో మురళీధర స్వామి, యోగేశ్వరరావు, సుంకరి వెంకటేశ్వర్లు, వీరస్వామి,పద్మావతి,పద్మ, నిరంజనరెడ్డి, అస్మాతార, వెంకన్న, ఇమామ్, దర్గయ్య, విజయ్ కుమార్ మైసయ్య పాల్గొన్నారు.




## కొత్తపేటలో వీధికుక్కల బీభత్సం





బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య అక్టోబర్ 31 : బయ్యారం మండలం కొత్తపేట గంధంపల్లి గ్రామపంచాయతీకి చెందిన పిల్లల నరేష్ కొడుకు పిల్లల నవనీత్ తమ ఇంటి పరిసర ప్రాంతాల్లో ఆడుకుంటూ ఉండగా వీధికుక్క బాలుడి పై దాడి చేసి చేతిపై వీపు పైన కొరకడంతో బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు.గాయపడ్డ బాలుడిని అత్యవసర చికిత్స నిమిత్తం మహబూబాబాద్‌జిల్లా ఏరియా హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు.

## ఇందిరమ్మ గృహ సముదాయం లేని గ్రామం లేదు

### - ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31,మేజర్ న్యూస్ (సూర్య):మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని ఇందిరా గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ దేశ స్వతంత్ర్యం అనంతరం దేశం కోసం దేశ సమగ్రతను కాపాడేందుకు ప్రాణాలు త్యాగం చేసింది. ఖలిస్తాన్ ఉగ్రవాదులను నిలువరించేందుకు చర్యలు చేపట్టి ప్రాణాలు పోగొట్టుకున్నారని తెలిపారు.ప్రతి గ్రామంలో భూమి సేకరించి, ఇల్లు నిర్మించిన ఘనత ఇందిరమ్మదేన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే సీఎం లక్ష్యం

### - ఎమ్మెల్యే డా మురళీ నాయక్

### - పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31,మేజర్ న్యూస్ (సూర్య) : రైతుల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం గా పని చేస్తున్నారని ఎమ్మెల్యే డా మురళీ నాయక్ అన్నారు.మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో బెతోల్ గ్రామం నందు పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ స్థానిక నాయకులు,వ్యవసాయ అధికారులు,రైతు సంఘ నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ రైతులు పండించిన పత్తి పంటలను తప్పనిసరిగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని, ఎవరూ ప్రైవేట్ దళారుల వలలో పడకూడదని సూచించారు. రైతుల సమస్యలను అర్థం చేసుకుని, సరైన మద్దతు ధర కల్పిస్తూ ప్రభుత్వం రైతులకు అన్ని విధాలా అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని అహర్నిశలు కృషి చేస్తున్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో రైతులకు ప్రభుత్వం మద్దతుగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్, డైరెక్టర్లు, జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.